19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
బుధవారం 17 డిసెంబరు 2025
పేజీలు 8

# దేశ సార్వభౌమత్వ పరిరక్షణకు వాజ్‌పేయి కృషి



**వాజ్‌పేయి జీవితం ఆదర్శనీయం: మంత్రి కొలుసు పార్థసారథి**

**బాపట్లకు చేరిన అటల్ మోదీ సుపరిపాలన బస్సుయాత్ర**

**వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కాంస్య విగ్రహావిష్కరణ**

సూర్యప్రతినిధి, బాపట్ల

దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోటానికే దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్ పేయి నిరంతరం కృషి చేశారని జిల్లా ఇంచార్జి మంత్రి, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అటల్ బిహారి వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా అటల్ మోదీ సుపరిపాలన బస్సుయాత్ర మంగళవారం బాపట్ల జిల్లాకు చేరుకుంది. బస్సు యాత్రకు రాష్ట్ర మంత్రులు ఘనంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణం జాతీయ రహదారి కూడలి వద్ద ఏర్పాటుచేసిన దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాసన మండలి సభ్యురాలు పోతుల సునీత, బాపట్ల, చీరాల, వేమూరు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, నక్కా ఆనందబాబు, ఎం ఎం కొండయ్య, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవన్ కలిసి ఆవిష్కరించారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించి, నైతిక విలువలతో వాజ్ పేయి జీవించారని మంత్రి



మిగతా 8లో

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు
# జిల్లా పగ్గాలు

**పశ్చిమ ప్రకాశానికి రాజకీయ దిక్సూచి**

**గ్రామస్థాయిలో బలోపేతం, క్యాడర్‌లో ఉత్సాహం**

**అధిష్టానం బాధ్యతల అప్పగింతతో సర్వత్రా హర్షం**

సూర్యప్రతినిధి, ఒంగోలు



ఒంగోలు పార్లమెంటు టిడిపి జిల్లా అధ్యక్షుడిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఎంపిక కావడం పశ్చిమ ప్రాంత రాజకీయాల్లో కీలక మలుపు కానుంది. అనుభవం, ఆత్మవిశ్వాసం, కలిగిన నాయకుడికి పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించింది. కనిగిరి నుంచే కాకుండా మొత్తం పశ్చిమ ప్రకాశం సమస్యలపై పట్టు ఉన్న నాయకుడిగా డాక్టర్ ఉగ్రకు గుర్తింపు ఉంది. సాగునీటి కొరత, రహదారులు, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక అంశాలపై నిరంతర పోరాటం ఆయన ప్రత్యేకత. ఇప్పుడు జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడంతో ఆ సమస్యల పరిష్కారానికి రాజకీయ బలం చేకూరనుంది. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం, క్యాడర్‌లో ఉత్సాహం నింపడం, యువతను ముందుకు తెచ్చే కార్యాచరణ రూపొందించడం ఆయనకు సాధ్యం అనే విశ్వాసం టిడిపి శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ఆయన నాయకత్వం దిక్సూచిగా మారుతుందన్న అంచనాలు బలంగా వినవస్తున్నాయి. మొత్తానికి ఒంగోలు టిడిపి జిల్లా పగ్గాలతో, పశ్చిమ ప్రకాశం రాజకీయంగా మాత్రమే కాకుండా.. అభివృద్ధిలోనూ దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# జీవితం విలువ తెలుసుకొని జాగ్రత్త వహించాలి

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు: ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ పరిశీలన



ఒంగోలు, మద్దిపాడు, మేజర్‌న్యూస్ : రవాణా శాఖ నిబంధనలను తప్పక పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు వాహనదారులకు సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారణకు బ్లాక్ స్పాట్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. మంగళవారం నేషనల్ అథారిటీ అధికారులు కలసి ఎన్‌హెచ్-16పై గల మద్దిపాడు గ్రోత్ సెంటర్ వద్ద రోడ్డు ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలను

మిగతా 8లో





ఢిల్లీలోని ఇండియా హాబిటేట్ సెంటర్‌లోని జూనిపర్ హాల్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులతో ఏర్పాటు చేసిన 'ఆరోగ్యకరమైన భారతదేశం కోసం ఐఎంఏ ప్రణాళిక'లో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు

## జిల్లాలో 1779.6 మెట్రిక్ టన్నుల
# ధాన్యం సేకరణ

**జిల్లాలో 45 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు**

**దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు**

**మద్దతు ధరతో ధాన్యం కొనుగోలుకు చర్యలు**

**మీడియాతో జెసి ఆర్.గోపాలకృష్ణ**



5 లో...



**జిల్లాకు ఎంపికైన 281 మంది కానిస్టేబుళ్లు**

ఈనెల 22 నుంచి తొమ్మిది నెలలు పాటు శిక్షణ



8 లో...

## శ్రీ హరిహరక్షేత్రంలో వైభవంగా ధనుర్మాస వ్రత వేడుకలు ప్రారంభం

అంకురార్పణ చేసిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగారావు దంపతులు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## దేవినూతల, కావూరివారిపాలెంలో 'పొలం పిలుస్తుంది'

చీరాల రూరల్ మేజర్‌న్యూస్: చీరాల మండలం దేవినూతల మరియు కావూరి వారి పాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పాల్గొని రైతులకు మొక్కజొన్న పంటలో ఎరువుల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. మొక్కజొన్న పంటలో ఎరువులను సక్రమంగా వినియోగిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఎకరానికి రెండు బస్తాల యూరియాను మూడు దశల్లో వేయాలని సూచించారు. అదేవిధంగా ఎకరానికి 30 కిలోల భాస్వరం ఎరువును దుక్కు దశలో వేయాలని, 50 కిలోల పొటాష్‌ను దుక్కులో ఒక సారి, కండె వచ్చినప్పుడు మరోసారి వేయవలసిన అవసరం ఉందని తెలిపారు. రైతులు ఈ సూచనలను పాటించి పంట దిగుబడులను పెంచుకోవాలని కోరారు.



## అంతరిక్ష శాస్త్రవేత్త మురళీవరప్రసాద్‌కు సన్మానం

చీరాల, మేజర్‌న్యూస్: దేవాంగపురి పంచాయతీలోని గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాంతో కలిసి అంతరిక్ష పరిశోధనలు చేసిన ఈపురుపాలెం వాస్తవ్యులు డా. అందే మురళీ వరప్రసాద్‌ను సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు మాట్లాడుతూ యువతకు అంతరిక్ష పరిశోధనలపై అవగాహన కల్పించినందుకు ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.




## జంపని పాఠశాలలో నమూనా ఎన్నికలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని జిల్లాపరిషద్ ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికలు మంగళవారం నిర్వహించినట్లు పాంశాల ప్రధానోపాధ్యాయులు కే బదరీ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల విధానం తెలుసుకొనుటకు ఉపయోగపడినదన్నారు. విద్యార్థులు ఈ మొత్తము కార్యక్రమమును సోషల్ టీచర్ కె మేరీథెరిసామ్మ పర్యవేక్షణలో నిర్వహించారన్నారు. ఓట్ల లెక్కింపు విధానము కూడా తెలియజేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో విజేతలను ప్రధానోపాధ్యాయుడు బదరి నారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యమ్మ,మెస్సి రాణి, రాంబాబు,పార్ధసారధి,ప్రకాష్ వెంకట్రామయ్య,దుర్గాదేవి,సహాని, నాయక్,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం లోని10,5 వార్డ్ లలో శ్రీనగర్,రాజీవ్ కాలనీ నందు "స్వచ్చంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్" చిన్ని లక్ష్మి శ్రీనివాస రావు పర్యవేక్షణ లో కాలువల లో బ్లీచింగ్ పౌడర్ మరియు దోమలు నివారణ మందు చల్లించడం జరిగింది. అదే విధంగా 5వార్డ్ రాజీవ్ కాలని నందు సానిటరీ వర్కర్లు కాలవ మీద సైడ్ గడ్డిని తొలగించి, కాలవలను క్లీనింగ్ చేయించటం జరిగినది. కార్యక్రమములో సానిటరీ సెక్రెటరీలు రవి ప్రకాష్, విశ్వనాథం పాల్గొన్నారు.

# మానవాళికి దిక్సూచిలా ఏసుక్రీస్తు జన్మదినం



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ మానవాళి కి ఏసుక్రీస్తు జన్మదినం దిక్సూచిలా ఉన్నదని ఆయన పుట్టుక తర్వాతనే క్రీస్తుకు పూర్వం క్రీస్తుకు తర్వాత అనేది సత్యమని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు, మంగళవారం కొల్లూరులో ట్రూత్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు, ఏసుక్రీస్తు బోధించిన మార్గం అందరిని శాంతి, సన్మార్గంలో నడవాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు, మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసన మండల సభ్యులు అలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయగలిగిన పాలకులనే ఎన్నుకోవాలని ఏసుప్రభు ప్రబోధించారన్నారు, బోధకులైన మీరు రాజు ఏవిధంగా ఉంటే రాజ్యం వర్ధిల్లుతుందో అటువంటిని పాలకులు ఎన్నుకునే విధంగా ప్రజలకు తెలియజెప్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు, టిడిపి నాయకులు డాక్టర్ కనకాల మధుసూదన్ ప్రసాద్ మాట్లాడు తూ ట్రూత్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ఐజాక్ చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు, ఈసందర్భంగా క్రిస్మస్ కేక్ ని కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం పాస్టర్లకు నూతన వస్త్రాలు బహకరించారు, కార్యక్రమంలో హార్వెస్ట్ ఇండియా వ్యవస్థాపకులు కత్తెర సురేష్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాఘవరావు, జ్ఞానేంద్ర భగవానులు, శుద్ధపల్లి నాగరాజు, వివిధ సంఘాల పాస్టర్లు, నియోజకవర్గంలోని ఐదు మండలాల పాస్టర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల పట్ల అవగాహన పెంచాలి




చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: బాల్యవివాహాల వలన జరిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించాలని చుండూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. మంగళవారం చుండూరు మండల రెవెన్యూ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలన పై మహిళ సంక్షేమ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో సూపర్వైజర్ శకుంతల మాట్లాడుతూ బాల్య వివాహాలపై ఐసిడిఎస్ కృషి చేస్తున్నప్పటికీ అది ఏమాత్రం సరిపోవటం లేదని అధికారులు ప్రజలందరూ సహకరిస్తేనే బాల్య వివాహాలను నిర్మూలించగలుగుతామన్నారు. ప్రజలలో అవగాహన పెంచి భయం పోగొట్టి మహిళలకు ఆడపిల్లల భద్రతకు భరోసా ఇచ్చే లా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. తహసిల్దార్ నాగవర్ధన రావు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. కార్యక్రమం లో సి ఎస్ డి టి కిషోర్, అంగన్వాడి కార్యకర్తలు రాజ్యలక్ష్మి, స్వర్ణలత,భాగ్యమ్మ, శశికళ, రాజ్యలక్ష్మి, సుజాత,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఏవీవీ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈవో



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి సింగ్ శ్రీనివాసరావు ఏవివి పాఠశాలను మంగళవారం సందర్శించారుజఈ సందర్భంగా పదవ తరగతి వందరోజుల యాక్షన్ ప్లాన్ గురించి చర్చించారు. పదవ తరగతి విద్యార్థులకు సూచనలు ఇచ్చి హండ్రెడ్ పర్సెంట్ రిజల్ట్ రావాలని కోరారు పాఠశాల ఉపాధ్యాయులకు 100 డేస్ యాక్షన్ ప్లాన్ విషయంలో తగు సూచనలు ఇచ్చి పాఠశాల పదవ తరగతి క్లాసులు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించేలాగా ఆదేశాలు ఇచ్చారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అన్ని తరగతులను సందర్శించారు వారితోపాటు మండల విద్యా శాఖ అధికారి ఎస్ నిరంజన్ ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు పాఠశాల ప్రధానోపాధ్యాయుని వై సత్యవతి నీ ఉపాధ్యాయులకు 10వ తరగతి యాక్షన్ ప్లాన్ విషయంలో తగు సూచనలు ఇచ్చి 100% ఉత్తీర్ణత సాధించేటట్లు చూడాలని ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: సిఆర్‌డిఏ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిం చిన కట్టడాలను సి ఆర్ డి నిబంధనలకు అనుగుణంగా క్రమబద్ధీకరించుకోవాలని సి ఆర్ డి ఏ ఇంజనీర్ ఎస్ ఎల్ సుబ్బారావు తెలియజేశారు. మంగళవారం మండలంలోని చావలి,జంపని, వేమూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985 నుండి, 2025 ఆగస్టు 8 లోపు నిర్మించిన అనధికార కట్టడాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం సి ఆర్ డి ఏ కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని అందుకోసం 23 జనవరి 26 లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. అందుకు సంబంధించి వివరాలను గ్రామ సభలో వివరించారు, కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు సుభాష్ చంద్రబోస్,కోటేశ్వరరావు, చావలి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



బాపట్ల మేజర్‌న్యూస్: మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆర్డీఓ గ్లోరియా, తహసిల్దార్ షలీమా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## దేశాభివృద్ధికి వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: అటల్–మోదీ సుపరిపాలన యాత్ర మంగళవారం బాపట్లకు చేరుకుంది. ఈ యాత్రలో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపట్లలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కొలుసు పార్థసారథి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనంద్‌బాబు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య తదితర కూటమి నాయకులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అటల్ బిహారీ వాజ్‌పేయి దేశాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక పాలనతో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న విధానాన్ని ప్రజలకు వివరించారు.



## జాతీయ ఉపాధి హామీ పనుల తనిఖీలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం 2024–25 సంవత్సరం నకు మంగళవారం నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు. జరిగిన 100 రోజుల పనులను గురించి తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో సోషల్ ఆడిట్ అధికారి నాగరాజు, అంజి, కృష్ణ, ఏపీవో జై చంద్ర, టీఏ జాఫర్, మురళి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## శక్తి యాప్, డ్రగ్స్‌పై అవగాహన

వేటపాలెం మేజర్‌న్యూస్: ఎస్పీ బి.ఉమామహేశ్వర రావు ఆదేశాలు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో పుల్లరిపాలెం పంచాయతీలోని కొత్తరెడ్డిపాలెం, రామచంద్రాపురం పాఠశాలల్లో శక్తి టీం అవగాహన నిర్వహించింది. శక్తి టీం ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ కె. సుబ్బా రావు శక్తి యాప్ వినియోగం, ఫోక్సో చట్టం, మాదకద్రవ్యాల ప్రమాదాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం 17 డిసెంబరు 2025


# పశువుల రక్షణకు ప్రభుత్వం ముందడుగు



## మల్లపాలెంలో పశువుల హాస్టల్‌కు స్థల పరిశీలన

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండలంలో మూగజీవుల సంరక్షణకు వినూత్న కార్యక్రమం చేపటనున్నారు. మనుషులకు మాత్రమే కాదు, ఇప్పుడు పశువులకు కూడా హాస్టల్స్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10 లక్షల వ్యయంతో పశువుల హాస్టల్ నిర్మాణానికి చర్యలు ప్రారంభమయ్యాయి. మంగళవారం మండలం లోని మల్లపాలెం గ్రామంలో పశువుల హాస్టల్ కోసం తహశీల్దార్ కె.వెంకటేశ్వరావు, ఇంచార్జి ఎంపీడీవో మరియదాసు, ఏపీఓ మోషే, పశువైద్య అధికారి టి.నాగులు మీర కలిసి స్థలాన్ని పరిశీలించారు.హాస్టల్ నిర్మాణానికి అనువైన ప్రాంతాన్ని అధికారులు పరిశీలించి,అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శనగ నారాయణరెడ్డి గ్రామంలో స్థలాన్ని చూపిస్తూ, పశువుల రక్షణకు ఈ హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పుల్లలచెరువు మండలంలో తొలిసారిగా చేపడుతున్న ఈ పశువుల హాస్టల్ నిర్మాణం పూర్తయితే మూగజీవుల సంక్షేమానికి దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.



## అమ్మవారి సేవలో హరిశరన్‌దేవగన్

గిద్దలూరు,మేజర్‌న్యూస్: నీచే అగ్రికల్చరల్ ఆర్గనైజింగ్ ఫార్మర్ లిమిటెడ్ చైర్మన్ ఎకనామికల్ వీకర్ సెక్షన్ ఫార్మర్ లీడర్ హరిశ్చంద్రదేవగన్, సీఈవో పంకజ్ మిశ్రా గిద్ద లూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ లు తిరుపతిలోని తిరుచానూరు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా హరి శరన్ దేవగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అద్భుతంగా ఉందని ప్రస్తుత పాలనలో రైతులకు మేలు జరగాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి రైతు ఆర్థిక అభివృద్ధి చెందాలని రైతే రాజుగా జీవించాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రైతుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి అన్యాయం జరుగుతున్న రైతులకు మేలు జరిగేందుకు వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు ప్రత్యేక కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## గ్రామాలలో స్వచ్ఛమైన నీరు తాగాలి



జరుగుమల్లి మేజర్‌న్యూస్: గ్రామాలలో స్వచ్ఛమైన నీరు ప్రజలు తాగాలని ప్రభుత్వ లక్ష్యమని జాన్ పాన్ రాజ్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని తూమాడు గ్రామంలో మరమ్మతులకు నోచుకుని ఉన్న బోరింగ్‌ను తిరిగి మరమ్మతులు చేపట్టి ప్రజలకు నీటి సౌకర్యం కల్పించిన సహకరించిన అధికారికి ఆ గ్రామ ప్రజలు రుణపడి ఉంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు అయితే గత ఏడాది నుంచి ఆ బొరింగ్ నిరుపయోగంగా ఉందని ఎవరు పట్టించుకోలేదని ఈ విషయాన్ని ఆ గ్రామ టిడిపి తోక వెంకటేశ్వర్లు చెప్పడంతో స్పందించిన అధికారి జాన్ పాన్ రాజ్ వెంటనే సిబ్బందిని తీసుకుని వచ్చి మరమ్మతులు చేపట్టి ప్రజల నీటి వసతిని తీర్చడం జరిగిందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పాల్గొన్నారు.

## వికలాంగురాలికి ఆర్థిక సహాయం

మార్టూరు, మేజర్ న్యూస్: బొబ్బేపల్లి గ్రామానికి చెంది గుర్రాల మరియమ్మ (37) సంవత్సరాలు గల సోదరికి పుట్టుకతోనే రెండు కాళ్లకు పోలియో వ్యాధి సోకింది. తల్లిదండ్రులు ఇరువురు చనిపోయారు. భర్త పిల్లలు ఎవరు లేరు, ఒంటరి జీవిత పోరాటం సాగిస్తున్నది. ఈ విషయం గమనించిన హెల్పింగ్ హాండ్స్ కమిటీ ఈరోజు షుమారుగా రూ. 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి, షేక్ బాషా కేబుల్, పుట్ట అయ్యప్పస్వామి, జాష్టి సాంబశివరావు, షేక్ హబీబా, షేక్ కాలేశా, బొల్లాపల్లి పౌల్ వెంకటేశ్వర్లు బొబ్బేపల్లి, గంజాం సుభాని, పఠాన్ ఖాసింబుడే, బి బెన్ని రిపోర్టర్, మరియు స్థానిక నేతలు పాల్గొన్నారు.



## బాల్యవివాహాల నివారణపై ప్రతిజ్ఞ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు నివారణపై మంగళవారం సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మేజర్ సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయిలో వివిధ శాఖల మహిళా ఉద్యోగులకు నిర్వహించిన అవగాహన సదస్సు లో ప్రతిజ్ఞ నిర్వహింపచేశారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమం, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ పట్ల సార్డ్స్ సంస్థ అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఎం.ఎస్.కె.లకు ప్రత్యేకంగా మండల స్థాయిలో జరిగిన అవగాహన సదస్సులో ఎంపీడీవో డి సురేష్‌బాబు, ఐసిడిఎస్ జిల్లా లీగల్ కం. ప్రొబె షన్ ఆఫీసర్ బి. రత్న ప్రసాద్,మేజర్ సార్డ్స్ జిల్లా డైరెక్టర్ రావి ప్రహసింత్, తమ తమ ప్రసంగాల్లో ప్రభుత్వ పథకాలు, సంక్షేమం, బాల్య వివాహాలు నివారణ తదితర వాటిపై వివరించారు. తల్లిదండ్రులు లేని పిల్లలను గుర్తించి వారికి చేయూత అందించాలన్నారు. బాల్యవివాహ రహిత సమాజం కొరకు అందరూ నడుం బిగించాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్. మండల సూపర్వైజర్లు డి.సావిత్రి, పి. నాగలక్ష్మి, మేజర్‌సార్డ్స్ కోఆర్డినేటర్స్ ఎం. శ్రీనివాస రావు, వై.సుమన్, కమ్యూనిటీ సోషల్ వర్కర్ ఎన్.బాల కాశమ్మ, మండల స్థాయిలో అంగన్వాడీ వర్కర్స్, ఏఎన్ఎంలు, సచివాలయం ఎం.ఎస్.కెలు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవస్థానంలో రిపోర్టర్ భానుచందర్‌కు ఘన సన్మానం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఎన్టీవీ, భక్తి టీవీ, వనిత టీవీ రిపోర్టర్ పింగళి భానుచందర్ కు మంగళవారం ఘన సన్మానం జరిగింది. ప్రతి సంవత్సరం అయ్యప్ప దీక్షను 108 రోజుల పాటు తీసుకునే ఆయన, ఈ సంవత్సరం కూడా 18వ సారి 108 రోజుల దీక్షను పూర్తి చేసుకొని శబరిమల యాత్రకు సిద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా, దేవస్థానం కమిటీల గురుస్వాముల ఆధ్వర్యంలో ఆయనకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గురు స్వాములు, ఆలయ అర్చకులు శాలువా కప్పి, స్వామి వారి ఆశీస్సులతో సత్కరించారు. పింగళి భానుచందర్ జనవరి 16వ తేదీన స్వామి వారి ఇరుముడి కట్టుకుని శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా తనకు సన్మానం చేసిన గురుస్వాములకు, అర్చకులకు కార్యక్రమంలో పాల్గొన్న సకల మాలధారణ స్వాములకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పాఠశాలలు సందర్శించిన ఎంఈవో కొండారెడ్డి



సిఎస్‌పురం,మేజర్ న్యూస్: మండలం లోని సి.నాగులవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, నాగులవరం,చింతపూడు ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న డొక్కాసీతమ్మ మధ్యాహ్నభోజన పథకం నాణ్యతను హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు బి.దేవిడ్ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఇఓ మాట్లాడుతూ విద్యార్థులకు వందరోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలుచేసి విద్యాభివృద్ధి కృషిచేయాలని అదేవిధంగా ప్రభుత్వం విద్యారంగానికి సంభవించిం సూచించిన నియమాలు నమోదు తప్పనిసరిగా చేయాలని పదవతరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## కె.అగ్రహారంలో వైభవంగా ధనుర్మాస వ్రతాలు ప్రారంభం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలం లోని కే అగ్రహారంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం ధనుర్మాస వ్రతాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 16-12-25 వ తేదీ నుండి 15-1-26 వ తేది వరకు ప్రతిరోజు పూజా కార్యక్రమాలు విశేషంగా జరుపబడతాయి. బుధవారం జరిగిన ధనుర్మాస వ్రత కార్యక్రమంలో శిద్దా హనుమంతరావు దంపతులు, ఉదయ్ దంపతులు, భరత్ దంపతులు పాలుగొన్నారు. పూజారి, ప్రవచనకర్త పి.రామానుజాచార్యులు, పూజారి వెంకటేశు, శ్రీను, హరి,దామోదర్ రాంబాబు ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ధనుర్మాస వ్రత కార్యక్రమాలకు భక్తులం దరూ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## రాష్ట్ర కార్యదర్శిగా 'వేమా శేషు'



చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎస్టియు 79వ కౌన్సిల్ సమావేశం కడప జిల్లాలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గంలో ప్రకాశం జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా వేమా శేషు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వేమా శేషు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసా గుతూ ఎప్పుడూ లేని విధంగా వృత్తిలో ఉన్న ఉపాధ్యాయులు టెస్ట్ పాస్ కావాలి నిబంధనను పెట్టడం సరికాదని ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది పెండింగ్ డిఏలు ప్రకటించాలని 2003లో అపాయింట్ అయిన పాతపెన్షన్ విధానానికి తీసుకు రావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మార్కాపురం జిల్లా ఏర్పాటుపై నాగిరెడ్డిపల్లెలో సంబరాలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మార్కాపురంజిల్లా ఏర్పాటుకు ప్రకటన పట్ల నాగిరెడ్డిపల్లెలో టిడిపి నాయకులు నాగిరెడ్డి భీమాంజనేయరెడ్డి, దశరథ రామిరెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు పలువురు మంగళవారం రాత్రి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఎన్నికల్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కృషిని కొనియాడారు. జిల్లా ఏర్పాటు ఆమోదించటం పట్ల కృతజ్ఞతగా సీఎం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కొనియాడాతూ జేజేలు పలికారు. గ్రామంలోని నాయకులు కార్యకర్తలు, మహిళలు సీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షద్వానాలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, జవ్వాజి బాషాపతి నాయుడు, వెంకట్ రెడ్డి, ఏ నరసింహం తదితరులు పాల్గొన్నారు.



# పిపిపి విధానంపై వైసిపి అసత్య ప్రచారం: మంత్రి అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై వైసీపీ అబద్దపు ప్రచారం చేస్తూ ఆనందం పొందుతున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆరోపించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పీపీపీ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా హర్షించిందని దీనిని ఓర్చుకోలేక వైసీపీ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం పై అసత్య ఆరోపణ చేస్తూన్న సంగతిని ప్రజలు గమనిస్తూ వైసిపి పార్టీని చీదరించుకుంటున్నారని అయినా ఆ పార్టీ నాయకులకు కొంచెం కూడా బుద్ధి రావడం లేదని ఆరోపించారు.జగన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో 500 కోట్లు ఖర్చు పెట్టి 5 మెడికల్ కాలేజీలు కూడా కట్టలేకపోయారని ఆ సంగతిని వైసీపీ నాయకులు తెలుసుకొని జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించాలని సూచించారు.పీపీపీ విధానంలో రెండేళ్లలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం అదనంగా ఉచిత ఎన్ఆర్ఐ సీట్లు పెరుగుతున్నాయని ఈ విధంగా పేదలకు వైద్యం విద్యను అందించేందుకు కృషి చేస్తున్న ప్రభుత్వంపై వైసీపీ నాయకులు విషం చిమ్ముతున్నారని తెలిపారు.జగన్ విధానంలో అయితే మెడికల్ కాలేజీల నిర్మాణానికి 25 ఏళ్లు పడుతుంది కానీ వైసీపీ కోటి సంతకాల పేరుతో సిగ్గు లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్న సంగతిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.జగన్ కు అసలు రుషికొండపైన ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఉందా అని ప్రశ్నించారు. పులివెందులలో కూడా మెడికల్ కాలేజీ నిర్మించలేకపోయిన అసమర్థుడు జగన్ అని ఆరోపించారు.



## కానిస్టేబుల్ ఉద్యోగాలకు 191 మంది ఎంపిక

సూర్యప్రతినిధి, బాపట్ల

మంగళగిరిఏపీఎస్‌పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో రాష్ట్రవ్యాప్తంగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన 5,757 మందికి సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. వీరిలో బాపట్ల జిల్లాకు చెందిన 191 మంది ఎస్‌సీటీపీసీ అభ్యర్థులు ఉన్నారు. అభ్యర్థులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాపట్ల పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుంచి 11 ఆర్టీసీ బస్సుల ద్వారా మంగళగిరికి జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ రవాణా ఏర్పాటు చేశారు.ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించడం గర్వకారణమని, పోలీస్ ఉద్యోగం ప్రజాసేవతో కూడిన బాధ్యత అని అన్నారు. శిక్షణను సమర్థవంతంగా పూర్తి చేసి నిష్పక్షపాతంగా, ప్రజల్లో నమ్మకం కలిగేలా విధులు నిర్వహించాలని అభ్యర్థులకు సూచించారు. ఎంపికైన అభ్యర్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



# ఇసుక రేవులకు అనుమతి మంజూరు

సూర్యప్రతినిధి, బాపట్ల



మంగళవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజల అవసరాల కోసం కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో నూతనంగా రెండు ఇసుక రేవులకు అనుమతి మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అనుమతి మంజూరు చేసిన కొల్లూరు మండలంలోని ,చిలుమూరు గ్రామం ఇసుక రేవులో 4.870 హెక్టార్లలో 73050 మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యత ఉందన్నారు. గాజుర్లంక- ఉత్తర ప్రాంతంలో 4.800 హెక్టార్లలో 72000 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉందన్నారు. ఆ ప్రాంతాల్లో తవ్వకాలకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారులకు ఆయన సూచించారు.భట్టిప్రోలు మండలం, ఓలేరు ఇసుక రేవు నుండి ఇసుక సరఫరాకు అడ్డంకులు తొలగినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఓలేరు ఇసుక రేవు 4.960 హెక్టార్లలో 68,774 మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందని, ఈ ఇసుక రీచ్ నిర్వాహణను గత ఏజెన్సీ వర్క్ ఆర్డర్ ప్రకారం నిర్వహించాలని ఆయన తెలపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్,జిల్లా గనులు, భూగర్భశాఖ అధికారి బి రామచంద్ర, డి టి ఓ పరంధామరెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, చీరాల రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారులు చంద్రశేఖర్, రామలక్ష్మి,కమిటీలోని ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పల్స్‌పోలియో విజయవంతం చేయాలి: కమిషనర్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో ఈనెల 21న నిర్వహించే పల్స్ పోలియో విజయవంతం చేసేందుకు ఆరోగ్య విభాగ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంగళవారం మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు,ఏ.యన్. యమ్‌లు మరియు ఆశా వర్కర్లతో ఆయన సమావేశం నిర్వహించారు .ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు అందించాలన్నారు. ఆ రోజు వేయించకపోతే 22,23 తేదీల్లో సిబ్బంది ఇంటింటికి వెళ్లి అందించాలన్నారు.

# ఉపాధ్యాయుల ఆటల పోటీలను తిలకించిన ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు టిఆర్ఆర్ కాలేజీలో డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యా యుల ఆటల పోటీలు మంగళవారం జరిగాయి ఈ కా ర్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు పాల్గొన్నారు.పోటీలను వీక్షించడమే కాకుండా, బ్యాట్ పట్టి సరదాగా క్రికెట్ ఆడారు.ముం దుగా ఉపాధ్యాయులందరినీ పేరుపేరునా పలకరిస్తూ ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు పాఠాలు చెబుతూ,నిత్యం బిజీగా ఉండే ఉపాధ్యాయులు మానసిక ఉల్లాసం కోసం అప్పు డప్పుడు ఆటల పోటీలు జరుపుకోవటం సంతోషమని ఎమ్మెల్యే తెలిపారు.ఉపాధ్యా యులంతా కలిసి మెలిసి తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ పి.పి నరసింహారావు, ఎంఈఓ లు కే.సుబ్బారెడ్డి,ఎమ్.ఎన్.కే శర్మ,పి.వి రమణయ్య,రత్నం,మల్లికార్జున,మాల్యాద్రి శివకు మార్,విశ్రాంతి వ్యాయామధికారి టి.సుబ్బారావు, కందుకూరు బాయ్స్ హైస్కూల్ వ్యాయామ అధికారి సుబ్రమణ్యం ఇతర వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీని మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యుత్ శాఖ రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యుత్తును వ్యర్థంగా వినియో టగి టంచరాదని కలెక్టర్ చెప్పారు. జాతీయ ఇంధనాన్ని పొదుపుగా వాడాలన్నారు. విధేయతను వృధా చేయడం వ్యర్థమైన విద్యుత్తు పరికరాలను వినియోగిం చడం మంచి పద్ధతి కాదన్నారు. అలాంటి వాటిని వాడరాదని విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇంధన వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలన్నారు. భావితరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు చేసుకోవాలని వివరించారు. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలను చైతన్య పర్చాలన్నారు. విద్యుత్తును ఎలా పొదుపు చేయాలి అనే అంశంపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఉద్యోగులు నగరంలో ప్రదర్శన నిర్వహించారు. ప్లేకార్డులు, నినాదాలతో ప్రదర్శన పట్టణంలో సాగింది.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ ఆంజనేయులు, ఈఇ పివిఆర్ మల్లికార్జునరావు, ఈఇ జి.భాస్కర్ రావు, ఈఇ పి.హుస్సేన్ ఖాన్, ఏవో పి.శ్రీనివాసరెడ్డి, డిఇ టి.శ్రీని వాసరావు, ఇంజినీర్లు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత అభివృద్ధికి చంద్రబాబుతోనే స్వర్ణయుగం

దర్శి, మేజర్‌న్యూస్: యువతకు అద్భుతమైన భవిష్యత్తు అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రేయింబగలు కష్టపడుతున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం దర్శి పట్టణంలోని డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ 18 నెలల కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి, ఉపాధి లక్ష్యంగా పరిశ్రమల స్థాపన, ఐటీ కంపెనీల స్థాపన లక్ష్యంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు పడుతున్న తపన మనం చూస్తున్నామన్నారు. నారా లోకేష్ బాబు అమెరికా పర్యటన, ఆస్ట్రేలియా పర్యటన, రాష్ట్రంలో ఐటీ కంపెనీలను నెలకొల్పాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నారు.వైజాగ్ లో గూగుల్ ఒక ప్రతిష్టాత్మకమైన సంస్థ మనకు మణిహారంగా వచ్చింది. అదేవిధంగా తిరిగి అనేక కంపెనీలు చంద్రబాబు మీద నమ్మకంతో స్థాపిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అనేక సంస్థలు తెలంగాణ వైపు వెళ్లిపోయాన్నారు 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకు వెళుతుందని డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఉద్యోగ ఉపాధి లక్ష్యంగా మన ప్రభుత్వం ముందుకు వెళుతుంది. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ కూడా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నమే ఇది అన్నారు. మన కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం, ప్రజల అవసరాలు తీర్చే ప్రభుత్వం ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా మార్చే లక్ష్యంగా 2047 విజనరీగా ముందుకు వెళుతున్నామన్నారు. దర్శిలో మొదటిసారి మెగా జాబ్ మేళాలో ఏర్పాటు చేసి దాదాపు 500 మందికి మన ఉద్యోగాలు అందించగలిగామని నాకెంతో సంతృప్తిగా ఉందన్నారు. ఆ తరువాత ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రెండవసారి మరియు ఇప్పుడు మూడోసారి ఈ జాబ్ మేళా మన దర్శి ప్రాంతంలో నిర్వహించుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో దర్శి మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, నీటిసంగం డీసీ ఎలుగొండా రెడ్డి, సంగా తిరుపతి రావు, గొర్రె సుబ్బారెడ్డి, కర్ణ శ్రీను, కనకం శ్రీను, ఫణిదపు వెంకట్రామయ్య తదితరులు ఉన్నారు.





# వెలుగు ఏపిఎం పనితీరుపై 'ప్రజాదర్బార్'లో ఎమ్మెల్యే ఆగ్రహం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం తర్లుపాడు మండలతహసీల్దార్, కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహించారు. అధికారులపనితీరుపై అసహనంఈసందర్భంగా వెలుగు ఏపీయం పనితీరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు అధికారి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వకుండా విధులను సక్రమంగా నిర్వహించడం లేదని పలువురు ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, ప్రజా సమస్యల పట్లబాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. 103 వినతులు తక్షణ పరిష్కా రానికి ఆదేశం ప్రజాదర్బార్‌కు మండలనలు మూలల నుండి భారీగా ప్రజలు తరలివచ్చారు. మొత్తం 103 అర్జీలుఅందగా, వాటిలోఅత్యధికంగా రెవెన్యూ, పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదులు వచ్చాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరి పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడి సమస్యను పరిష్కరిస్తాం. అందుకే ప్రతి 15 రోజులకు ఒకసారి మండల కేంద్రాల్లో ప్రజాదర్బార్ని నిర్వహిస్తున్నాం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో 1779.6 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ



- జిల్లాలో 45 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు
- దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు
- మద్దతు ధరతో ధాన్యం కొనుగోలుకు చర్యలు
- మీడియాతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్లో ఈనెల 16వ తేదీ వరకు 212 మంది రైతుల నుండి రూ.3.99 కోట్ల విలువగల 1779.6 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ చెప్పారు. మంగళవారం ప్రకాశం భవనంలోని తన చాంబర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లాలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా ధాన్యం సేకరణ తీరు, సాధిస్తున్న పురోగతిని ఆయన వివరించారు. ఇప్పటివరకు రూ.3.98 కోట్లను 211 మంది రైతులకు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన డబ్బులను తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్ నందు జమ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో లేట్ ఖరీఫ్, ఎర్లీ రబీ సాగును దృష్టిలో పెట్టుకుని రైతుల వద్ద నుంచి ప్రతి గింజా కొనుగోలు చేసేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టిందన్నారు. రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో కూడిన ఏర్పాట్లను చేసినట్లు చెప్పారు. గోనెసంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లు అందించినట్లు తెలిపారు. ధాన్యాన్ని విక్రయించడంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబరు 8008901457ను సంప్రదించవచ్చని జాయింట్ కలెక్టర్ చెప్పారు. వాట్సాప్ 73373 59375లోనూ సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాల మేరకు 24 గంటల లోపు నాణ్యతకు తగ్గ మద్దతు ధరను రైతులు పొందవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో 45 ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు ఈసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. దళారులను ఆశ్రయించి మద్దతు ధర కన్నా తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి నష్టపోవద్దని సూచిం చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా ధాన్యాన్ని విక్రయించుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ వరలక్ష్మి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బస్సుయాత్ర విజయవంతం

### బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ ఏలూరి



మార్కాపురం, మేజర్‌న్యూస్: సోమవారం ఒంగోలులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో నిర్వహించిన అటల్-మోదీ సుపరిపాలన బస్సు యాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఈ బస్సు యాత్రలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయపథంలో నడిపించారని అన్నారు. మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో గర్వకారణమని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. దేశ నిర్మాణంలో అటల్ జీ చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమం ద్వారా సుపరిపాలన, అభివృద్ధి, జాతీయత అనే అంశాలను ప్రజలకు మరింత దగ్గర చేయగలిగామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా అటల్-మోదీ ఆలోచనలను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తలు సంసిద్ధులై ఉన్నారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు జిల్లా పగ్గాలు

### కేక్ కటింగ్‌తో సంబరాలు చేసుకున్న టిడిపి తమ్ముళ్ళు



పా వ ు వా ం ు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియమితులైన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం పట్టణంలోని మహాలక్ష్మి పాలకేంద్రం ఆవర ణంలో టిడిపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్ష పదవి ఉగ్ర నరసింహారెడ్డికి దక్కిన ఆనందంలో టిడిపి తమ్ముళ్లు కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకుంటూ సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు బొల్లా నరసింహారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), బొల్లా మహాలక్ష్మమ్మ, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా, యర్రి కోటిరెడ్డి, నొస్సం నాగేంద్ర చారి, మెంటా నరసింహారావు, కావేరి రసూల్, బత్తుల సత్యం, దేవరపు మాల్యాద్రి,దేవరపు రమణమ్మ, మద్దిశెట్టి రమాదేవి, జగదాబి రమణమ్మ, తడికమల్ల సుబ్బారావు, పత్తు మస్తాన్, మండ్లా రమణయ్య తదితరులు పాల్గొని ఉగ్ర నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.



## కోసనేరు చెరువు అభివృద్ధికి చర్యలు

### తూర్పునాయుడుపాలెంలో చెరువును పరిశీలించిన డ్వామా పిడి జోసెఫ్‌కుమార్



ఒంగోలు, టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు, కొండేపి మండలాల్లో మంగళవారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ప్రాజెక్ట్ డైరెక్టర్ జీ. జోసెఫ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ, కొండపి మండలంలోని ముప్పవరం గ్రామ పంచాయతీల్లో అనిమల్ హాస్టల్స్‌లను నిర్మించుటకు అనువైన ప్రదేశాలను పశు సంవర్ధక శాఖా జేడి ఎన్. వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. అనంతరం ప్రతి నియోజకవర్గంలో ఒక చెరువును అభివృద్ధి చేయుటకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామ పంచాయితీలోని కోనేరు (కోసనేరు చెరువు) వాటర్ షెడ్ నిధుల ద్వారా ల్యాండ్ లెవెలింగ్, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, అభివృద్ధి చేయుటకు వీలున్న అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భన కార్యక్రమంలో సంబంధిత మండల అభివృద్ధి అధికారులు, ఏపివోలతో పాటు పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దర్శి అభివృద్ధి ప్రదాత శ్రీరాములు: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం అభివృద్ధికి మూల పురుషుడు స్వర్గీయనారపు శెట్టి శ్రీరాములు అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ స్థానిక గడియార స్తంభం సెంటర్లో మంగళవారం ఎన్టీఆర్, శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి డాక్టర్ లక్ష్మి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ శ్రీరాములు ప్రజల నుండి వచ్చిన నాయకుడిని, ప్రజల హృదయాలను గెలిచిన నాయకుడని, ఆనాడు కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఎదురించి పోరాడి గెలిచిన ప్రజా నాయకుడిని ఆమె వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రమంతా ఏకపక్షంగా వైసిపి నామినేట్ చేసుకొని ఎన్నికలకు రానివ్వకుండా దౌర్జన్యాలు చేస్తుంటే, చైతన్యవంతమైన దర్శి యువత తెలుగుదేశం శక్తులు ఎదురొడ్డి పోరాడి పిచ్చయ్య గారిని గెలిపించుకున్నారు అంటే దర్శి ప్రాంతం తెలుగుదేశానికి బలమైన ప్రాంతం. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చియ్య, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు,దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లల చెరువు చిన్న, మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షులు కలవకలను చంద్రశేఖర్, డీసీ అధ్యక్షులు ఎలుగొండా రెడ్డి, సంగా తిరుపతిరావు, గొర్రె సుబ్బారెడ్డి, కర్ణ శ్రీను, కనకం శ్రీను, ఫణిదపు వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ఎంపీడీఓ సురేష్ ఆకస్మిక తనిఖీ



ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం, పెద్దపట్టపు పాలెం సచివాలయాలను ఎంపీడీఓ బి.సురేష్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు.

# గుంటూరు జిల్లా టిడిపి అధ్యక్షునిగా పిల్లి మాణిక్యరావు నియామకం

## సుజన్ మాదిగ హర్షం



ఒంగోలు, మేజర్‌న్యూస్ :అమరావతి రాజధానిగా పేరొందిన అతి పెద్ద గుంటూరు జిల్లాకు రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్‌గా పనిచేస్తున్న పిల్లి మాణిక్యరావుకి గుంటూరు జిల్లాకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమించడం పట్ల రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. రాజధాని జిల్లా అయిన గుంటూరు జిల్లాకు పార్టీ అధ్యక్షుడు చేయటం మంచి కార్యక్రమం అని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మాదిగ సంక్షేమ పోరాట సమితి తరపున ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఆయన తెలియజేశారు. పార్టీలో క్రియాశీలకంగా ఎదిగి నమ్మకంగా పార్టీకి పని చేస్తున్న మాణిక్యరావు పట్ల సానుకూల దృక్పథం ప్రకటించి, అతని సేవలను మరింత విస్తృతంగా వినియోగించుకోవాలని భావించి రాజధాని జిల్లాకు తెలుగుదేశం పార్టీకి అధ్యక్షులుగా చేయడం మాదిగలకు, పెద్ద గౌరవాన్ని తెలుగుదేశం పార్టీలో ఇవ్వటం జరిగినట్లేనని సుజన్ మాదిగ తెలియజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటుగా, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌కు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ఆ రోడ్డున పోలేం బాబోయ్



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పుగుండూరు గంగమ్మ హొటల్ కూడలి నుంచి సాయి బాబా స్తూపం వరకు ఉన్న వీధిలో తాము పోలేమని పలువురు భక్తులు, స్థానికులు వాపోతున్నారు. గ్రామంలోని చెత్తను సేకరించి ఇక్కడే రోడ్డు వెంబడి వేయడంతో రోడ్డు దుర్గంధం వస్తోంది. దీంతో ఇటువైపు వెళ్లాలంటేనే స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామం నుంచి ప్రతి గురువారం జాతీయ రహదారి వెంబడి ఉన్న స్థాయి స్తూపం వద్దకు భక్తులు పెద్ద ఎత్తున వెళుతుంటారు. వారు కూడా ఈ రోడ్డుపై ముక్కుమూసుకొని వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త తెలగతోటి శామ్యూల్ ఆ రోడ్డు దుస్థితిపై సోషల్ మీడియాలో వీడియో పెట్టుగా అదికాస్త వైరల్గా మారింది. ఇప్పటికైన పాలకులు తక్షణమే గ్రామంలో చెత్తడంపింగ్యార్డును ఏర్పాటు చేయాలని ఇక్కడి చెత్తసమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# పేస్ ఎన్ఎస్ఎస్ బృందం ఏడురోజుల ప్రత్యేక శిబిరం




టంగుటూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు సమీపంలోని కరుమంచి గ్రామంలో పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్–2 ఆధ్వర్యంలో 08-12-2025 నుండి 14-12-2025 వరకు 7 రోజుల ప్రత్యేక సేవాశిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. శిబిరం మొదటి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించి, గ్రామంలో ఇంటింటా సర్వే చేపట్టారు. రెండవ రోజు స్వచ్ఛమైన తాగునీరు వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మూడవ రోజు వ్యవసాయం సేంద్రీయ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పేస్ ఎస్ఎస్ఎస్ యూనిట్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాలు గ్రామస్తుల నుండి విశేష స్పందన పొందాయి. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జివికే మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్ వీరాంజనేయులు, డీన్ అక్కడ మిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ కే రూప అక్కేషు, డీన్ ఫస్ట్ ఇయర్ డాక్టర్ జి సుబ్బారావు, ఇతర విభాగ అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం. మల్లికార్జున్ రావు, బి. సురేష్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాకు ఎంపికైనా 281 మంది కానిస్టేబుళ్ళు

## 22 తేదీ నుండి తొమ్మిది నెలలు పాటు శిక్షణ




ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈనెల 22వ తేదీ నుండి తొమ్మినెలలు శిక్షణ ప్రారంభం కానుంది. ఈసందర్భంగా ప్రకాశం జిల్లాకు ఎంపికైన 281మందిలో (సివిల్ 88 మంది పురుషులు, 38 మంది మహిళలు, ఏపిఎస్‌పి – 155మంది) కానిస్టేబుళ్లతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కానిస్టేబుళ్ల శిక్షణా కాలంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి నిర్వహణలో ఉండాల్సిన బాధ్యతపై వారికి అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణకుమార్, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ముందుగా ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. పోలీసు ఉద్యోగం అనేది అత్యంత బాధ్యతతో కూడినదని, ఇకపై వ్యక్తిగతంగా వృత్తిపరంగా ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించాలని సూచించారు. కానిస్టేబుల్ అనేది పోలీసు శాఖకు వెన్నుముక్క లాంటిదని, కానిస్టేబుళ్ల లేకుండా పోలీసు శాఖను ఊహించలేమని, క్షేత్ర స్థాయిలో వారు అందించే సేవలపైనే లా అండ్ ఆర్డర్ వ్యవస్థ ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా సైబర్ నేరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రత, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి ప్రతి అంశంలో కానిస్టేబుల్ పాత్ర అత్యంత కీలకమ న్నారు. శిక్షణా కేంద్రాల్లో అందుతున్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకుని, తొమ్మిది నెలల శిక్షణను ఉత్తమంగా పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పోలీసు అధికారులు ఆకాంక్షించారు. అనంతరం విజయవాడకు వెళ్లే అభ్యర్థుల ప్రయాణాన్ని అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, డీటీసీ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్ఐ రమణారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసి ప్రజారోగ్యాన్ని కాపాడండి





కొమరోలు, మేజర్ న్యూస్: అంకితభావంతో పనిచేసే ప్రజారోగ్యాన్ని కాపాడాలని మంగళవారం నాడు జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మీటింగ్లో మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్లు చంద్రశేఖర్, డాక్టర్ శాంతిలు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలియజేస్తూ రెడ్డి చర్ల, బ్రాహ్మణపల్లి, చింతలపల్లి, అల్లినగరం హెల్త్ సెంటర్లలో ఎలక్ట్రిఫికేషన్ నీటి వసతి లేకపోవడం, రెడ్డిచెరలో హెల్త్ సెంటర్ కి వెళ్ళడానికి దారి లేకపోవడం, స్థానిక పిహెచ్సిలో ఆర్వో ప్లాంట్ తదితర సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా ఎంపీపీ అమూల్య, ఎంపీడీవో ఎస్ సత్యంలు మాట్లాడుతూ సంబంధిత అధికారులతో వెంటనే సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అలాగే ఆసుపత్రికి అదనంగా మందులు కొనడం కోసం మండల పరిషత్ నుంచి పదివేల రూపాయలు చొప్పున అందిస్తామని ఎంపీపీ హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులలో అంకితభావంతో ప్రజలకు పనిచేసే ఏకైక సిబ్బంది వైద్య సిబ్బంది అని అటువంటి వైద్య సేవలను బాధ్యతగా ఇష్టంతో పని చేసినట్లయితే, మండల ప్రజల ఆరోగ్యంకు ఎటువంటి ఇబ్బంది ఉండదని కావున సిబ్బంది అందరూ కూడా మండల ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించే విషయంలో సేవలందించే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలియజేశారు. రెడ్డి చర్ల సర్పంచ్ ఉమాదేవి తాటిచెర్ల ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# పాస్టర్లకు వస్త్రాల బహుకరణలో కందుల విగ్నేష్‌రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్ :రాబోయే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాప్టిస్ట్ ఫీల్డ్ పాస్టర్లకు వస్త్ర బహుకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఏబీఎన్ కాంపౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కందుల విగ్నేష్ రెడ్డి మాట్లాడుతూ, పాస్టర్లు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. పాస్టర్లకు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మా ఇంటి తలుపు మీకు ఎప్పుడూ తెరుచుకునే ఉంటుందని అని హామీ ఇచ్చారు. మా నాన్నను గెలిపించిన మీ అందరిని మేము ఎప్పటికీ మరచిపోమని టీడీపీ యువ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం, కందుల విగ్నేష్ రెడ్డి మరియు వరికుంట్ల అనిల్ కుమార్ చేతుల మీదుగా పొదిలి బాప్టిస్ట్ ఫీల్డ్ పాస్టర్లకు క్రిస్మస్ కానుకగా వస్త్రాలను బహుకరించారు. కార్యక్రమంలో పొదిలి పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రత నిబంధనలతోనే మెరుగైన సమాజం: సీఐ

దర్శి మేజర్‌న్యూస్:రోడ్డు భద్రత నిబంధన పాటించి ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐ వై రామా రావు కోరారు. దర్శి సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలో ఉన్న అన్ని పెట్రోల్ బంకుల యజమానులతో దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రామారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈవిషయంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పెట్రోల్ బంక్ యజమా నులు సహకరించాలని సీఐ వై.రామారావు సూచించారు.ప్రతి పెట్రోల్ బంక్‌లో ఒక వ్యక్తిని నియమించి, అతని ద్వారా మైక్ ద్వారా నిరంతరం హెల్మెట్,సీట్ బెల్ట్ ప్రాధాన్యతపై ప్రకటనలు వినిపించాలని తెలిపారు.



# వరి మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏవో

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బైటమంజులూరు, ముప్పవరం గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు చేసి ఈ పంట నమోదు చేయించుకున్న రైతులు దగ్గర ఉన్న వరి పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రం మైన రామకూరు రైతు సేవ కేంద్రంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 2,389 ప్రకారం అమ్ముకొనవచ్చునని కావున రైతులు రైతు సేవకేంద్ర అధికారులు కలిసి పంటలను అమ్ముకొనుటకు షెడ్యూల్ తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటకు అక్కడక్కడ కత్తెరపురుగు ఆశించి ఉన్నదని దీని నివారణకు ఇమామెట్టిన్ బెంజోయేట్ అనే ముందుని లీటర్ నీటికి 1.5 గ్రాములు చొప్పున నీటిలో కలిపి పైరు మోములో పడే విధముగా సాయంత్రం వేళ పిచికారి చేసుకోన్నచో పురుగు ఉధృతిని నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శివరాజు, వ్యవసాయ సహాయకులు టి.గోపి కిరణ్ ఆయా గ్రామాల రైతు పాల్గొన్నారు.

# రెండు వేల మందికి రూ.10 కోట్ల మేర సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



రేపల్లె, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్య అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని నియోజకవర్గంలో 2000 మందికి 10 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశామని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. అనారోగ్య కారణాలతో బాధపడుతున్న లబ్ధిదారులకు మంగళవారం 41 మందికి 86 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం అప్పుల పాలవ్వకూడదనే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిది ద్వార వైద్య ఖర్చులకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేస్తుందన్నారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో మంత్రి సోదరులు శివప్రసాద్, కృష్ణ పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాన్ని మురళీధర్ రావు, టిడిపి పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, నిజాంపట్నం జిల్లా పరిషత్ సభ్యులు నర్రా సుబ్బయ్య, కేసన రామకృష్ణ, చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు, కూచినపూడి మార్కెట్ యాడ్ చైర్మన్ ఓగిబోయిన వెంకట్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఈ పంటలో పేర్లు నమోదు చేయించుకోవాలి

టంగుటూరు, మేజర్‌న్యూస్: రైతులు తాము పండించిన పంటను ఈ పంటలో పేర్లు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్, శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని అనంతవరం, వెలగపూడి గ్రామాలలో మంగళవారం జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే యంత్ర పరికరాలు అందజేస్తామని తెలిపారు. ఒంగోలు సహాయ వ్యవసాయ సంచాలకులు బి, రమేష్ బాబు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ ఇచ్చే సదుపాయాలను సద్విని చేసుకొని లాభసాటి దిగుబడులు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి, యుగంధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శివరామరాజు, ఉప సర్పంచ్ కసుకుర్తి భాస్కర్, టంగుటూరు ప్రాథమిక సహకార సంఘం త్రిసభ్య కమిటీ సభ్యులు కోటపాటి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎన్, వెంకటేశ్వర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు మృదులత, మత్స్యశాఖ సహాయకులు రవి, అనంతవరం, వెలగపూడి గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## వితంతువులకు నూతన వస్త్రాలు అందజేత

బాపట్ల, మేజర్‌న్యూస్: జె సి న్ ఎం ఎం సర్వీస్ సోసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బాపట్ల మండలంలోని చెరువు జమ్ములపాలెం నీరుపేద కుటుంబల వారికీ విధవరాండ్లకు, వృద్ధులకు నూతన దుస్తులు పంపిణీ చేయటం జరిగింది. మంగళవారం జెసిన్ఎంఎం సర్వీసు సొసైటీ అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లీ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గత కొన్ని సంవత్సరముల నుండి ఈ కార్యక్రమాలు ముందుకు సాగిస్తున్న జె సి న్ ఎం ఎం సర్వీస్ సోసైటీ అన్ని దానాలు కన్నా విద్యా దానం వస్త్రాలు దానం గొప్పదని మన పెద్దలు అనుభవంతో చెప్పినట్లుగా ఈ ప్రాంత అవసరతనుబట్టి వస్త్ర దానం చేస్తున్నట్లు తెలియజేస్తు, ఇదే విదంగా ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని సర్వీస్ సోసైటీ అధ్యక్షులు జాన్ వెస్లీ కోరారుఈ కార్యక్రమంలో జె సి న్ ఎం ఎం సర్వీస్ సోసైటీ అధ్యక్షులు కన్నెగంటి జాన్ వెస్లీతో పాటుగా దాసరి సుజాత, కట్టా శ్యామల, కటికల బుల్లిబాబు, మద్దిరాల సంతోష్. కాకి ఐజాక్. జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల భూ సమస్యలు పరిష్కరించాలి



బల్లికురవ మేజర్‌న్యూస్: సుదీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోని మండలంలోని కూకట్లపల్లి గ్రామ గిరిజనుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు.ఐదు దశాబ్దాలుగా తాము ప్రభుత్వం వారిచ్చిన భూములను సాగు చేసుకుంటున్న రికార్డులను మాత్రం సక్రమంగా నమోదు చేయలేదని,రీ సర్వే తో తమ సమస్యలు పరిష్కారం లభిస్తుందని ఆశించిన అది అమలకు నోచుకోలేదన్నారు.వెనుకబడిన గిరిజనుల సమస్యల పట్ల ప్రభుత్వ అధికారులు ఉదా ఓసీనంగా వ్యవహరిస్తూ,వివక్షత చూపుతున్నారని విమర్శించారు.సరైన రికార్డు లేనందువలన బ్యాంకు రుణాలు,అన్నదాత సుఖీభవ లాంటి పథకాలకు,గిరిజనులు నోచుకోవడం లేదన్నారు.తక్షణమే భూములను సక్రమైనటువంటి పద్ధతుల్లో రికార్డుల్లోకి,నమోదు చేయాలని,లేకుంటే గిరిజనులు చేసే పోరా టాలకు అండగా ఉంటామని గంగయ్య పోరా టానికి మద్దతుగా నిలిచారు.అనంతరం తాసి ల్దార్ రవి నాయక్,కు వినతి పత్రం అందజేశారు.

## విద్యార్థుల అభ్యాసం, భోజన నాణ్యతపై పరిశీలన



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: సమగ్ర శిక్ష పథకం కింద ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలపై పర్యవేక్షణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనిల్ కుమార్ మంగళవారం పుల్లలచెరువులోని కేజీబీవీ పాఠ శాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు,విద్యార్థుల వర్క్‌బుక్స్‌ను ఆయన పరిశీలి ంచారు.తరగతి గదుల్లో విద్యార్థుల అభ్యాస స్థాయిని గమనించి, బోధన విధానాలపై ఉపా ధ్యాయులతో చర్చించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేసి, భోజనం నాణ్యత సంతృప్తికరంగా ఉందని తెలిపారు.పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడిన అనిల్ కుమార్, వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు ఎలా సాగుతోందో అడిగి తెలుసుకు న్నారు. లక్ష్యాలను సాధించేలా క్రమ శిక్షణతో చదవాలని విద్యార్థులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి ఇందిరా ప్రసాద్,పాఠశాల ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాశవాణి, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా పాఠశాలలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## గ్రామస్థాయిలో టిడిపి అభివృద్ధికి కృషి చేయాలి: దేవినేని



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల్లో టిడిపి మరింత అభివృద్ధి చెందేలా గ్రామస్థాయిలో పోలింగ్ బూత్ ఇం ఛార్జీలు,గ్రామపార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రత్యేకదృష్టి పెట్టి కృషిచేయాలని మండల టిడిపి పరిశీలకులు దేవినేనిచలమయ్య పార్టీశ్రేణు లకు సూచిం చారు.తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్ ఆదే శాల మేరకు మండల పరిశీలకులుగా నియమి తులైన త్రిపురాంతకం మండలానికి చెందిన దేవినేని చలమయ్య మండల టిడిపి నాయకులు, కార్యకర్త లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని టిడిపి బలహీనంగా ఉన్న 68,69, 89,92,104,112 పోలింగ్ కేంద్రాల పరిధిలో టిడిపి అభివృద్ధికి ప్రత్యేకదృష్టి పెట్టాలని అదే విధంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాల్లో క్షేత్రస్థా యిలో తీసుకువెళ్లి ప్రజలకు వివరించి టిడిపిని బలోపేతం చేయాలని పరిశీలకులు సూచిం చారు. కార్యక్రమంలో మండల టిడిపి పరిశీలకులు దేవినేనిచలమయ్య, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమే ష్, నాయకులు మన్నే పల్లిశ్రీని వాసులు, యన్.సి. మాలకొం డయ్య, కె.వెంకటకొండయ్య, బత్తుల వెంక టాద్రి,రేనాటి వెంకటేశ్వర్లు,మహబూబ్ బాషా, ఇసుకపల్లి తిరుపతయ్య, కె.యేసు రత్నం, బి.వి. రమణ, డాక్టర్ షేక్ అక్బర్, చావా సుబ్బయ్య,షేక్ ఖాజా వలి, చంద్రశేఖర్, పి.గురుకృష్ణ, శ్రీనివా సులు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి అభినందనలు తెలిపిన సానికొమ్ము తిరుపతిరెడ్డి




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: డైనమిక్ లీడర్ కనిగిరి శాసనసభ్యులు కనిగిరి అభివృద్ధి ప్రదాత గౌరవనీయులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి గారికి ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన హనుమంతునిపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరపతి రెడ్డి ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పార్టీ సరైన గాడి లో నడిపించే ఏకైక వ్యక్తి మన ఉగ్ర నరసింహారెడ్డి గారిని మన జాతీయ నాయకుడు ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రత్యేకంగా గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం అభినందనీయమని అన్నారు.

## ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపిన ఇంద్రభూపాల్ రెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షునిగా ఎన్నిక కాబడిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి,జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరి కృష్ణ, రావి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య, కొండు విజయ భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఏరువ చెంచి రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, సోము చౌడారెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



వేటపాలెం, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ ను జనసేన పార్టీ చీరాల నియోజకవర్గం తరఫున నాయకులు ఆర్.కే. నాయుడు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్.కే. నాయుడు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బందికి అవసరమైన నివాస సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధిలో చైర్మన్‌గా శివ శ్రీనివాస్ సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ బలోపేతానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ కీలకంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు శుభాకాంక్షలు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి అభివృద్ధి ప్రదాత పేదల పాలిట పెన్నిధి కనిగిరి శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారికి ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భం గా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి (జి టి ఆర్) ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అభివృద్ధితో పాటు కనిగిరి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేయాలని రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలని తెలియజేశారు.

## కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించుకోవాలి



బల్లికురవ,మేజర్ న్యూస్: మండలంలోని పత్తి రైతులు తమ పత్తిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు అన్నారు.మంగళవారం మండలంలోని ,కొప్పెరపాలెం, వేమవరం గ్రామాల్లో నిర్వహించిన పోలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పత్తి విక్రయాలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతు సేవ కేంద్రాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఇంధన పొదుపుతోనే భవిష్యత్తు

## సూర్య ఘర్ పథకంతో పర్యావరణానికి మేలు - 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత వైసిపిది

### ఇందన పొదుపుపై అవగాహన ఉండాలి: గొట్టిపాటి లక్ష్మి






దర్శి, మేజర్‌న్యూస్: సహజ వనరులు, ఇందన, విద్యుత్ పొదుపుపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఇంధన పొదుపు పైనే రేపటి తరం భవిష్యత్ ఆధారపడి ఉందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా స్థానిక దర్శి పొదిలి రోడ్డులోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం నుండి గడియారం స్తంభం వరకు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పర్యావరణానికి మేలు చేయాలని కోరారు. విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని సహజ విద్యుత్తును అందరు ఉత్పత్తి చేసుకునే విధంగా సోలార్ వైపు మొగ్గు చూపాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వంలో ఒకరోజు విద్యుత్ ఉంటే ఒకరోజు ఉండదని 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ర్యాలీ పొదిలి రోడ్డులోని విద్యుత్ కార్యాలయం నుంచి మొదలై డిఎస్పీ ఆఫీసు, పీజీన్ కాంప్లెక్స్ గడియారం స్తంభం వద్దకు చేరింది. అధికారులు వినియోగదారులతో డాక్టర్ లక్ష్మి ప్రతిజ్ఞ చేయించారు. ఈఈపి వినియోగదారులు అందరూ ఫైవ్ స్టార్ రేటింగ్ పరికరాలు వాడాలని సహజ కాంతిని వాడుతూ లైట్లు తగ్గించాలని ఏర్పాటు చేసుకొని సహజ వనరుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మునిసిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య, తహసీల్దార్. శ్రావణ్, ఎంపీడీఓ కల్పన, మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల. వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లాల చెరువు చిన్న, విద్యుత్ శాఖ ఇఈ పి. శ్రీనివాసులు, వినియోగదారులు దర్శి డివిజన్ పరిధిలోని ఎ. డి. ఈ ఎ ఈ లు పాల్గొన్నారు.





## శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా ధనుర్మాస వ్రత వేడుకలు ప్రారంభం

### అంకురార్పణ చేసిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగారావు దంపతులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: మంగళవారం గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామికి తిరుప్పావై పారాయణం గోపూజ వైభవంగా నిర్వహించారు. నయన మనోహరంగా స్వామి అలంకరణ స్వామి వారి దర్శనం చేసుకున్న భక్తులు మధ్యాహ్నం సమయంలో స్వామి వారికి తిరుప్పళాండు,తిరుప్పల్లెలుచి, తురుప్పావై పారాయణము, ప్రథమ ఆరాధన, అర్చన, నైవేద్యం, హారతి, శాత్తు మొరై, మొదటి పాశురం సమర్పణ భక్తులచే సామూహిక విష్ణు సహస్ర పారాయణము ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆలయంలో వేంచేసి ఉన్న మూల విరాట్టులకు విశేష పూజాలు, విశేషంగా గో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గోదాదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ అర్చకులు వెంకట హరి కుమారాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం, వాహన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## చిన్న సంస్థలు డిజిటల్ సాంకేతిక వాడకం పెంపుదలకు చర్యలేవి: ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : చిన్న సంస్థలు డిజిటల్ సాంకేతిక వాడకం పెంపుదలకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేవని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. దేశంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు డిజిటల్ సాంకేతికత వాడకం పెంపు చర్యలు, చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు, కేటాయించిన - వాడిన నిధులు, సదుపాయాల కల్పన గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల శాఖ సహాయక మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే వివరణ ఇచ్చారు. దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు డిజిటల్ సాంకేతికత వాడకాన్ని పెంచుటకు కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖ వారు డిజిటల్ ఇండియా కార్యక్రమం క్రింద హార్డువేర్ - సాఫ్ట్వేర్ ఆధారిత సాంకేతికాలు, పాలనా సేవలు, ఆన్ లైన్ మౌలిక సదుపాయాలను పౌరులకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలకు డిజిటల్ సేవలను అందిస్తుందని తెలిపారు. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల మంత్రిత్వ శాఖ వారు ఇతర సంస్థల భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. దేశంలో ప్రభుత్వం అమలు చేయుచున్న పలు కార్యక్రమాల వలన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు వాటి ఉత్పత్తి, అమ్మకాలు, అనుసంధానాలను బాగా పెంచుకుంటున్నాయని, కార్యకమాలను అమలు చేసే సంస్థలకు నేరుగా నిధులు విడుదల చేయబడునని కేంద్రమంత్రి తెలియజేశారు.

## దేశ సార్వభౌమత్వ పరిరక్షణకు వాజ్‌పేయి కృషి

**మొదటి పేజీ తరువాయి** పార్థసారథి తెలిపారు. రాజకీయాల కంటే దేశ అభివృద్ధి కొరకు పని చేశారన్నారు. దేశం గొప్పతనాన్ని చాటి చెప్పాలని అవిరాల కృషి చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల సంక్షేమం కొరకే విశేషంగా వాజ్ పేయి కృషి చేశారన్నారు. దేశ రక్షణ వ్యవస్థ కొరకు న్యూక్లియర్ బాంబుల పరీక్షలను ధైర్యంగా ఆనాడు నిర్వహించారన్నారు. అగ్రదేశాలు భయపెట్టే ప్రయత్నం చేసినప్పటికీ ధైర్యంగా పరిశోధనలకు అనుమతించారని, అనుబాంబుల తయారీ పరీక్షలు సమర్థంగా చేపట్టారన్నారు. ప్రపంచ పటంలో అణు ఆయుధాలున్న గొప్ప దేశాల సరసన భారత్ దేశం నిలిచేలా విశేషంగా కృషి చేశారని కొనియాడారు. రాజకీయాలోకి వచ్చే ప్రతి నాయకుడికి ఆయన ఆదర్శప్రాయుడన్నారు. దేశానికి మేలు, అభివృద్ధి చేయాలని తీసుకున్న నిర్ణయాలలో ఆయన కీలక పాత్ర వ్యవహరించారన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధికి జాతీయ రహదారులు దోహదపడతాయని గుర్తించిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి అని వివరించారు. దేశం రూపు రేఖలు మార్చడంలో ఎంతో కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ జాతీయ రహదారుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. యువత అభివృద్ధికి పీఎం జీవనోపాధి పథకాన్ని మొదటిగా ప్రవేశపెట్టారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధికి మాజీ సీఎం వాజ్ పేయి కృషి చేశారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దేశ సేవలో ఆయన ఎన్నో మేలు రాళ్లను అధిగమించారన్నారు. దేశ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఆయన విగ్రహావిష్కరణలో పాల్గొనడం నా జీవితంలో మరువలేని సంఘటనగా అభివర్ణించారు. రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందని రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. దేశాభివృద్ధికి అటల్ బిహారి వాజ్ పేయి వేసిన పునాదిపై అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రధానమంత్రి మోడీ అమలు చేస్తున్నారని వివరించారు. జర్నలిస్ట్, కవిగా పరిచయమైన వాజ్ పేయి దేశ ప్రధానిగా ఎదిగారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షులు కె బంగారు బాబు, జనసేన పార్టీ నాయకులు ఆమంచి స్వాములు, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు నిషితారాజు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ఏ లక్ష్మీనారాయణ, పి వంశీ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ఉగ్ర సారథ్యంలో కొత్త శక్తి

### కార్యకర్తల్లో నమ్మకాన్ని నింపేలా ఉగ్ర నాయకత్వం

### టిడిపి సీనియర్ నేత పోతిరెడ్డి తిరుపతిరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అనుభవం, పట్టుదల, ప్రజా సమస్యలపై గట్టి దృష్టి కలిగిన నాయకుడు అని కనిగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షుడిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియామకంతో జిల్లా టిడిపికి కొత్త శక్తి లభించనుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తల గుండెల్లో నూతన ఉత్సాహం, నమ్మకాన్ని నింపే నాయకత్వం ఉగ్రకే సాధ్యమని పేర్కొన్నారు. అలుపెరగని పోరాట యోధుడిలా, ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదల కార్యకర్తలకు నమ్మకానికి నిదర్శనమని వెల్లడించారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం, సంకల్పం కొత్త శిఖరాలకు చేరేలా ఈ నియామకం పని చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలబడడంలో తనకంటూ ప్రత్యేకశైలి టిడిపికి బలాన్నిస్తుందని తెలిపారు. రాబోయే రాజకీయ ప్రకాశంలో టిడిపి జెండా ఎగురవేయడంలో ఉగ్ర నాయకత్వం కీలకపాత్ర పోషిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జీవితం విలువ తెలుసుకొని జాగ్రత్త వహించాలి



**మొదటి పేజీ తరువాయి** స్వయంగా పరిశీలించారు. స్థానిక పోలీసు, ఇతర శాఖల అధికారులతో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించి వారికి పలు సూచనలు తెలియజేశారు. మద్దిపాడు మండలంలోని గ్రోత్ సెంటర్ వద్ద బ్లాక్ స్పాట్‌ను వెల్లంపల్లి వద్ద పరిశీలించి, బ్లాక్ స్పాట్ ఉన్న ప్రదేశాల వాహనాలు వేగమును నియత్రించేలా సుస్పష్టమైన సైన్, హెచ్చరిక బోర్డులను, అవసరమైన చోట్ల , క్యాట్ ఐస్, కాన్వెక్స్ మిర్రర్, రేడియం బ్లింకర్స్, మలుపుల వద్ద రేడియం స్టిక్కర్స్, హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయాలని, హైవే రోడ్‌పై వాహనాలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకూడదని, ఏ ప్రదేశలలో ఫ్లై ఓవర్ అవసరమో గుర్తించి ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అక్కడ చెత్తను పూర్తిగా తొలగించి బస్సుస్టాప్ కూడా ఎర్పాటు చేయాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతున్నారని, బ్రెయిన్ డామేజ్ అయ్యి కోమాలోకి వెళ్లడం వంటి, ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీసులు, ప్రజలకు అనుసంధానంగా క్రొత్తగా రోడ్ సేఫ్టీ వారియర్స్ అనే టీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్పీ వారితో మాట్లాడి పలు సూచనలు తెలియచేశారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అనిల్ కుమార్, ఎన్‌హెచ్ టీం లీడర్ సురేష్ బాబు, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, మద్దిపాడు ఎస్సై వెంకట సూర్య, సిబ్బంది ఉన్నారు.

# ఈశ్వరచారి ఆత్మశాంతికై కొవ్వొత్తుల ర్యాలీ



గిద్దలూరు మేజర్ న్యూస్ గిద్దలూరు పట్టణంలో బీసీ రిజర్వేషన్లపై బలిదానం చేసిన తెలంగాణ బీసీ బిడ్డ ఈశ్వర చారి ఆత్మ శాంతికై కొవ్వొత్తుల ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ మీదుగా సావిత్రిబాయి పూలే విగ్రహం వరకు ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలీలో బీసీ నాయకులు ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నారు. బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్స్ పైన ఉన్న 50% సీలింగ్ను ఎత్తివేయాలని పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులు మాట్లాడుతూ బీసీ ఉద్యోగాల్లో ప్రమోషన్ ప్రమోషన్స్లో రిజర్వేషన్స్ కల్పించాలని బీసీ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. 10 శాతం లేని అగ్ర వర్ణాలకు కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ ఇవ్వడం చాలా దారుణమైన విషయం అని చెప్పి బీసీ సంఘాలు మాట్లాడారు. వెంటనే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఎత్తివేయాలని చెప్పి సీసీ ఉద్యోగ సంఘాలు బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి.



## ప్రశ్నించినందుకు అక్రమ అరెస్టులు


బాపట్ల, మేజర్న్యూస్: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్న తరుణంలో, కూటమి ప్రభుత్వాన్ని పర్మిషన్ లేకుండా విగ్రహాలు ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించినందుకు అక్రమ%శీ%గా అరెస్టు చేసి కర్లపాలెం పోలీస్ స్టేషన్ నకు తీసుకెళ్లి అక్కడి నుండి చిన్నగంజాం పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లి స్టేషన్ బెయిల్ పై విడుదల చేయడం జరిగినది భీమ్ ఆర్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వినయ్ రాజు, బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు గుదే రాజారావు చారువాక, కాగిత కోటేశ్వరరావు, రోజన్ బాబు తెలిపారు.ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తున్న ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడటానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని అనాసాలని చూస్తే పైకి లెగుస్తామని హెచ్చరించారు.



## చౌక ధరల దుకాణం తనిఖీ

బాపట్ల రూరల్, మేజర్న్యూస్: బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో మేక విల్సన్ నిర్వహిస్తున్న చౌక ధరల దుకాణం నెంబర్.0757076 ను గ్రామ విఆర్వో ఆనందరావుతో కలిసి తనిఖీ చేయగా అక్కడ 23 క్వింటాళ్ల 65 కేజీల బియ్యము తక్కువగా ఉండడంతో డీలర్ పై రెవెన్యూ డివిజనల్ అధికారి కేసు నమోదు చేశారు.ప్రతి ఒక్క డీలరు ప్రమాణాలు పాటించాలి ప్రతినెల 26వ తేదీ నుండి, నెల ఆఖరి వరకు 65 సంవత్సరములు పైబడిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు తప్పనిసరిగా వారి ఇంటి వద్ద నిత్యావసర సరుకులు తప్పక పంపిణీ చేయవలెను.ప్రతినెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు క్రమం తప్పకుండా షాపులు తెరచి, కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి. డీలర్ల వద్ద ఉండవలసిన నిల్వలలో ఎట్టి పరిస్థితులలో వ్యత్యాసములు ఉండడానికి వీల్లేదు. డీలర్లు అందరూ పై నియమములను తప్పక పాటించవలెను అని డీలర్లను కోరడమైనది.

## ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు: కోన




బాపట్ల, మేజర్న్యూస్: కోటి సంతకాల విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా నమస్కారాలు తెలిపారు మంగళ వారం రథం బజార్ లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్ని నియోజకవర్గాల నుంచి కోటి సంతకాల బుక్స్ ను సెంట్రల్ ఆఫీస్ కి తరలించామని, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు పార్టీ అధినాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అందజే యడం జరుగుతుందని తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోన రఘుపతి తండ్రిగా ఉండటమే కోనా ప్రభాకర్ రావు చేసిన తప్ప ,,కక్ష్య ఏదైనా ఉంటే నా మీద తీర్చుకోండి చనిపోయిన వారి మీద కాదు శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు. గతంలో నేను అధికారంలో ఉన్నప్పుడు మా నాన్న విగ్రహాన్ని నేను ఏర్పాటు చేసుకోలేనా కానీ ఒక పద్ధతి ప్రకారం చేశాను చట్ట పరంగా చేశాను కానీ ఇప్పుడు రాజకీయాలు చేస్తున్నారు. ఏదైనా కోపం ఉంటే నా మీద తీర్చుకోండి చని పోయిన మీద కాదు, మీరు ఇలానే చేస్తే ప్రజా ఉద్యమం వస్తుంది అని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన రఘుపతి గారు హెచ్చరించారు సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కోకిరాగో రెడ్డి, జోగి రాజా జాలరి రెడ్డి, నక్క వీరారెడ్డి, పట్టణ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య చికిత్స శిబిరం



వేటపాలెం, మేజర్న్యూస్: వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామ పంచాయతీలోని వాకా వారి పాలెం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పాడి రైతుల కోసం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా పాడి రైతులకు ఉచితంగా ఫీడ్ సప్లిమెంట్లు, అవసరమైన మందులు అందజేయడంతో పాటు గర్భకోశ సంబంధిత అనేక వ్యాధులకు చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం పశుసంపద ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా పాడి రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమేనని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధుల చికిత్సలు, దూడల నటన నివారణ, గొర్రెలు-మేకల నటన నివారణ వంటి సేవలు విస్తృతంగా అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ మురళీకృష్ణ (ఈఓ, డీఎల్డీఏ), డాక్టర్ చిట్టిబాబు (ఏడీ, చీరాల), డాక్టర్ రవికుమార్ , డాక్టర్ పుష్పలత , ఎం. వాసు (ఏహెచ్ఏ)తో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. శిబిరంలో మొత్తం 55 జనరల్ కేసులు, 42 గైనిక్ కేసులు, 56 దూడల నటన నివారణ కేసులు, 310 గొర్రెలు-మేకల నటన నివారణ కేసులకు చికిత్సలు నిర్వహించారు.

## డ్రైనేజీ పనులు వేగవంతం



నిజాంపట్నం, మేజర్ న్యూస్: మండలం లోని అడవులదీవి పంచాయతీ పరిధిలో అభివృద్ధి మొదలైంది గత ప్రభుత్వంలో పంచాయితీలో ఎలాంటి అభివృద్ధి జరగకపోయినప్పటికీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చొరవతో గ్రామంలో రూ 22 లక్షల వ్యయంతో డ్రైనేజ్ కాలువల పనులు మొదలుపెట్టారు. ఈ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేపై శిక్షణ



నిజాంపట్నం, మేజర్న్యూస్: ప్రతి ఒక్క శాఖలో ఉన్న సిబ్బంది యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో పాల్గొని సకాలంలో సర్వే పూర్తి చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి అధికారులకు సూచించారు. మంగళవారం నిజాంపట్నం 3వ సచివాలయంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే సర్వేలో ఉన్న పలు అంశాలను చర్చించి ప్రతి ఒక్కరు ఉదయం మరియు సాయంత్రం సమయపాలన ఆటినెంన్స్ వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవో డివి శివకుమార్, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, మండలంలో అన్ని పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎరువుల కొరతపై కలెక్టర్కు అర్జీ -సరఫరాకు ఆదేశాలు

చీరాల రూరల్, మేజర్న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎరువుల కొరతపై జిల్లా కలెక్టర్కు రైతులు అర్జీ సమర్పించగా, మంగళవారం సంబంధిత వర్గాలను అధికారులు పిలిపించారు. సమావేశంలో చీరాల వ్యవసాయ సహకార సంఘం లైసెన్స్ రెన్యువల్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో ఎరువుల సరఫరాలో జాప్యం ఏర్పడినట్లు తెలియజేశారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే లైసెన్స్ రెన్యువల్ పూర్తి చేసి ఎరువులు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా రైతు సేవ కేంద్రాలకు తక్షణమే ఎరువులు సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే తోటవారిపాలెం, బోయిన వారి పాలెం గ్రామాలకు ఎరువులు అందించినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు ఆర్డర్లు జారీ చేసిన వెంటనే ఎరువులు పంపిస్తామని మార్క్ఫెడ్ జిల్లా వ్యవసాయ అధికారి కరుణశ్రీ తెలిపారు.ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్సార్ విభాగ అధ్యక్షులు కావూరు రమణారెడ్డి, దేవ సహాయం, కొండూరు వెంకటరావు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్లో గ్రామీణ ఉపాధికి భారీ ఊరట



భట్టిప్రోలు, మేజర్న్యూస్: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో,కేంద్ర మంత్రి చవాన్ మార్గదర్శకత్వంలో ఎంజీయన్ ఆర్ఇజిఏ కూలీల వేతనాల కోసం ఆంధ్రప్రదేశ్కు నేడు రూ. 988 కోట్లు విడుదలయ్యాయని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరవుతు అనూరాధ తెలియజేశారు.మంగళవారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు నిధులు విడుదల కావటం ఆనందదాయకమన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్కు ఎంజీయన్ఆర్ ఈజీఏ కింద ఇప్పటివరకు రూ 7,669 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేయటం జరిగిందన్నారు.ఇందులో రూ 5,660ల కోట్లు కూలీల వేతనాలకు,రూ 2, 009ల కోట్లు,పనుల సామగ్రి మరియు పరిపాలనా ఖర్చులకు కేటాయించబడ్డాయనిపేర్కొనడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో, రాష్ట్రంలో అభివృద్ధి చివరి గడప వరకూ చేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అనూరాధ ఆశాభావం వ్యక్తం జేశారు.




## ధాన్యం మద్దతు ధరకు అమ్ముకోవాలి: ఈఓ

అద్దంకి,మేజర్న్యూస్: ధాన్యం మద్దతు ధర కు అమ్ముకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. పేరాయపాలెం మరియు మోదేపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ధాన్యం మద్దతు ధర క్వింటాల్ కి గ్రేడ్ ఏ రకం 2389 రూపాయలు లభిస్తుందని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. గోతాలు, రవాణా ఛార్జీలు ప్రభుత్వమే భరిస్తుంది అని తెలిపారు. వరి లో ఉల్లికోడు నివారణ చర్యలు తీసుకోవాలని నివారణ కొరకు ఫిప్రోనిల్ ఎకరాకు 400 ఎం ఎల్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు పృథ్వీ సాయి, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, తదితరులు పాల్గొన్నారు.

## చీరాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



చీరాల, మేజర్న్యూస్: చీరాల బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేధావుల సంఘం ఆధ్వ ర్యం లో దివ్యాంగుల సంఘ నాయకులతో కలిసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా మేధావుల సంఘం అధ్యక్షుడు తేళ్ల రాంబాబు మా ట్లాడుతూ క్రిస్మస్ అంటే ప్రేమ, సంతోషం, పరస్పర సౌభ్రాతృత్వమని అన్నారు.

# కలెక్టర్ వినోద్‌కుమార్ జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ను అభివృద్ధి పదంలో నడిపిస్తున్న కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలను కర్లపాలెంలో కర్లపాలెం మానవతా శాఖ యాజల్లో ఉన్న అక్కి రాజు దిబ్బ కాలనీలో ఘనంగా పేద ప్రజల మధ్య నిర్వహించారు. ఈ కార్యక్రమం మడసాని బాలాజీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆహార పదార్థాలు, వృద్ధులకు దుప్పట్లు పండ్లు స్వీట్స్ పలహారములు పంపిణీ చేస్తూ కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవతా శాఖ సభ్యులైన బాలాజీ మాట్లాడుతూ నిరుపేదలకు చేయూత ఇవ్వటానికి తన వంతు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమారెడ్డి రామారావు , ఎండి మొహిద్దిన్ బేగ్ మానవతా శాఖ మండల అధ్యక్షులు తూనుగుంట్ల వెంకట సుబ్బారావు, కార్యదర్శి పరమానంద కుమార్, కోశాధికారి లలిత బాబుడైరెక్టర్ ఇన కొల్లు పోలీసు రావు, ఆట్ల బాలాజీ రెడ్డి, నంది పాటి సునీల్ శ్రీరామ్, కామేశ్వరరావు,ఎం జీవన్ జ్యోతి ఫలప్రోలు ఆంజనేయులు ఎం మంగయ్య, ఎం ఏడుకొండలు, ఎం నాగేశ్వరావుముఖ్య తదితరులు పాల్గొన్నారు




## కట్టుబడివారిపాలెంలో పొలం పిలుస్తుంది

కొండేపి, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని వెన్నూరు కట్టుబడివారి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అను బంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి యం మాల్యాద్రి అధ్యక్షత వహించి కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు వివరించారు కార్యక్రమం లో భాగంగా రైతులతో మాట్లాడుతూ రబీ సీజన్ లో సాగు చేయు వివిధ రకాల పంటలకి సంబంధించి సమగ్ర యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు కులంకుశం గా వివరించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శైలజ గారు మాట్లాడుతూ రబీలో సాగు చేయు పంటల్లో వచ్చే తెగుళ్ల గురించి వివరించారు.ఆనంతరం శనగ పంట ను పరిచిలించి ఎండు తెగులు నివారణకు కార్బెండెజియం 3g/లీ నీటికి లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 1g/లీ కలిపి స్ప్రే చేసుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఏఈఓ పి.కుమార్ విఏఏ లింగరావు రైతులు పాల్గొన్నారు.




## గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రజాప్రతినిధులు ,అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎంపీపీ యారం వనజ అన్నారు.కర్లపాలెం సర్వసభ్య సమావేశం ఎంపీపీ వనజ మంగళవారం నిర్వహించారు.పలు శాఖల అధికారులు తమ శాఖల కార్యక్రమాలను వివరించారు. పలు గ్రామాల సమస్యలను సర్పంచ్ లు,ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, త్రాగు నీటి సమస్యలు లేకుండా చేసుకోవాలన్నారు.నీటి పన్నులు నూరుశాతం వసూలు చేయాలన్నారు.అధికారులు ప్రవేశపెట్టిన పెట్టిన ఎజెండా ను సర్పంచ్ లు,ఎంపీటీసీలు ఆమోదించారు. కార్యక్రమంలో తహసీల్దార్ షాకిర్ పాషా, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, ఉపాధ్యక్షులు పంధరబోయిన సుబ్బా రావు సర్పంచ్ లు,ఎంపీటీసీ,కార్యదర్శులు,మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.



## సిఐటియు జెండా ఆవిష్కరణ

వేటపాలెం, మేజర్‌న్యూస్ : ఆల్ ఇండియా సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ వేటపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా బాధ్యులు నలతోటి బాబురావు మాట్లాడారు.ఆంధ్ర రాష్ట్ర విభజన అనంతరం తొలిసారిగా ఆల్ ఇండియా సిఐటియు మహాసభలకు విశాఖపట్నం వేదిక కావడం చారిత్రాత్మకమని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 25 రాష్ట్రాల నుంచి కార్మిక ప్రతినిధులు పాల్గొననున్న నేపథ్యంలో ఈ మహాసభలకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం ఏర్పడుతుందన్నారు.మారుతున్న ఆర్థిక విధానాల ప్రభావంతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, పని గంటలు, సామాజిక భద్రత వంటి అంశాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చ జరుగుతుందని తెలిపారు. కార్మికుల హక్కులతో పాటు వారి విధులు, బాధ్యతలపై కూడా స్పష్టత తీసుకువచ్చేలా చర్చలు సాగుతాయని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులపై పెరుగుతున్న భారం, ప్రైవేటీకరణ ప్రభావం, కాంట్రాక్ట్ వ్యవస్థ విస్తరణ వంటి అంశాలపై కార్మిక వర్గం సంఘటితంగా స్పందించాల్సిన అవసరం ఉందని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రతి కార్మికుడు ఈ మహాసభల విజయానికి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ చేయూత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెడ్ క్రాస్ కర్లపాలెం మండల చైర్మన్ ఎనకొల్లు పోలీసు రావు అన్నారు.కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదస్తులకు రెడ్ క్రాస్ సొసైటీ వారు తాత్కాలిక గుడారానికి తార్పల్లిన్ పట్టా,వంట సామాగ్రి , బొంత శామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో దుస్తులను, నిత్యవసర సరుకులు, కూరగాయలను అందించే కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా చైర్మన్ నారాయణ బట్టు సలహా మేరకు, త్యాగరాజ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులతో పాటు కర్లపాలెం అంబేద్కర్ సేవా సమితి గౌరవ అధ్యక్షులు మందపాటి పరమానంద కుమార్, మానవతా శాఖ సభ్యులు సోమ రౌతు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ హాస్టల్‌ను తనిఖీ చేసిన తహసీల్దార్ నారాయణరెడ్డి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు లోని బిసి బాలుర హాస్టల్ ను మంగళవారం తాసిల్దార్ నారాయణ రెడ్డి తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి తాసిల్దార్ నారాయణరెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వాలీబాల్, నెట్ కావాలని కోరగా రేపు అంద చేస్తాననీ తాసిల్దార్ నారాయణరెడ్డి విద్యార్థులకు హామీ ఇచ్చారు విద్యార్థులకు.

## మహమ్మదాపురంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురంనందు సోమవారం ఆంధ్రుల ఆరాధ్య దైవం అమరజీవి పొట్టి శ్రీరా ములు గారి అమూల్య ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళి అర్పించిడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ పొట్టి శ్రీరాములు గారి దేశభక్తిని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వారు చేసిన ఆమరణ నిరాహార దీక్షను, ప్రాణత్యాగంను విద్యార్థులకు వివరించి చెప్పారు. సీనియర్ ఉపాధ్యాయిని నాగమణి శ్రీరాములు గారి సంఘ సంస్కరణ ను, హరిజనోద్ధరణ కొరకు వారు చేసిన కృషిని తెలియజేశారు.పాఠశాలలో వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ఆలపించిన జాతీయ గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## రథసారథి ఉగ్రకు దారపనేని హర్షం

పామూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షుడిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నియమితుల వడంపై ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం జిల్లాలో పార్టీకి కొత్త దిశ స్పష్టమైన నాయకత్వాన్ని అందించిందని దారపనేని పేర్కొన్నారు. ఉద్యమ పంథా, ప్రజా సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగిన నాయకుడిగా ఉగ్ర కు ప్రత్యేక గుర్తింపు ఉంది. కార్యకర్తలను ఏకం చేసి ముందుకు నడిపించే శక్తి ఆయన కు ఉంది అని దారపనేని అన్నారు. ప్రకాశం జిల్లా రాజకీ యాల్లో ఈ నియామకం టిడిపికి బలమైన మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు.జిల్లా అభివృద్ధి, పార్టీ పునర్వ్య వస్థీకరణలో ఉగ్ర రథసారథిగా నిలిచి టిడిపిని విజయ బాటలో నడిపిస్తారు అని దారపనేని చంద్రశేఖర్ విశ్వాసం వ్యక్తం చేస్తూ ఉగ్ర కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిజిటల్ మహిళపై అవగాహన సదస్సు




కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహిళలు చిన్న,సన్నకారు పరిశ్రమలు స్థాపించి అభివృద్ధి సాధించాలని నేటి స్త్రీ ఫౌండర్ ,హెల్త్ కోచ్ దేవిరెడ్డి అన్నారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంవిరాజుపాలెంలోని ముస్లిం షాదీఖానాలో మహిళా అభివృద్ధి ,మహిళా సాధికారత పైమహిళలు కు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవి రెడ్డి మాట్లాడుతూ మహిళలు వంట గదికే పరిమితం కాకుండా గృహంలో ఉండి వస్తువులు ఎలా తయారు చేయాలి, ఎలా అమ్మాలి,రుణం ఎలా పొందాలి అనే వాటిపై అవగాహనతో పాటు రజా హిందూస్తాన్ నిది బాంక్ ద్వారా రుణ సదుపాయాలు కల్పించబడును అని వివరించారు.ఈ కార్యక్రమంలో శిరసాని లక్ష్మీ ,శైలజరాజు ,శ్రావణి ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష,షేక్ బాజి,పఠాన్ కరిముల్లా ఖాన్,బహదూర్ బాష తదితరులు మహిళలు పాల్గొన్నారు.

## దాడి ఘటనపై కేసు నమోదు

బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వైదన గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన నాగబోయిన నాగరాజు పై అదే గ్రామానికి చెందిన వారు దాడి చేసి గాయపరిచినట్లు,గాయపడ్డ నాగరాజు మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.నాగరాజును వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలియజేశారు.

## గడ్డి మందు తాగి ఆత్మహత్య

బల్లికురవ మేజర్ న్యూస్: మండలంలోని వైదన గ్రామానికి చెందిన వేణుగోపాల్ తరచు మద్యానికి బానిసై బాధ్యత రాహిత్యంగా తిరుగుతుంటాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు మందలించటంతో సోమవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించడంతో చికిత్స పొందుతూ వేణుగోపాల్ మంగళవారం మృతి చెందాడు.మృతునికి భార్య,ఇరువురు పిల్లలు ఉన్నారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగరాజు తెలియజేశారు.

## ఉగ్ర నరసింహారెడ్డికి అభినందనలు: కత్తి తిరుపాలు



హనుమంతుని పాడు మేజర్ న్యూస్ ప్రకాశం జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన గౌరవనీయులు, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి గారికి శుభాకాంక్షలు మీకు అప్పగించబడిన ఈ కీలక బాధ్యతను మీ విశాల రాజకీయ అనుభవంతో దూరదృష్టితో పార్టీ బలోపేతం దిశగా విజయవంతంగా నిర్వర్తిస్తారని ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తెలుగు దేశం పార్టీ మరింత బలంగా ఎదగాలని, ప్రజల మన్ననలు సంపాదించాలని ఆశిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు కత్తి తిరుపాలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు హనుమంతునిపాడు.



## మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో విజేతలు

పంగులూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారులు నాగభూషణం, జి వీరాంజనేయులు అన్నారు. మండలంలోని బుధవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పూసల రఘురామయ్య ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ మండల స్థాయి పోటీల కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు.ఈ సైన్స్ ఫెయిర్ పోటీలకు తలపడేందుకు వ్యక్తిగత విభాగంలో 6 పాఠశాలల నుండి, సామూహిక విభాగంలో పాల్గొనేందుకు 7పాఠశాలల నుండి, ఉపాధ్యాయ విభాగంలో పాల్గొనేందుకు 3 పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత విభాగంలో మొదటి స్థానం ఎన్ అశ్విన్ బూదవాడ ద్వితీయస్థానం పి. హితేంద్ర కొండ మంజులూరు, సామూహ విభాగంలో మొదటి స్థానం జి.హరిని, వి.సుమశ్రీ బుధవాడ, ద్వితీయ స్థానం కె.జాకబ్‌జపాన్‌శాస్త్రి, ఎన్ వెంకట చరణ్, ఉపాధ్యాయ విభాగంలో ఐ చంద్రశేఖరరావు కెమిస్ట్రీ జడ్పీ.పి.హెచ్. స్కూల్ బుదవాడ. మండల స్థాయి విజేతలు 19 తారీకున బాపట్ల జరిగే జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు పాల్గొంటారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్ కు న్యాయ నిర్ణీతగా కె. మీర్జాన్ జడ్పీహెచ్‌ఎస్ వాడరేవు కె. స్వర్ణలత జడ్పీహెచ్‌ఎస్ వేముల వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణరావు మండలంలోని వివిధ పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులు, ఎన్.లక్ష్మీనారాయణ పి. శ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అలవాల శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ పెద్దలు, పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరును మార్పు సరికాదు

### వ్యవసాయం సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధీ పథకం పేరును మార్చడం సరైన నిర్ణయం కాదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఎనికపాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి చట్టం సవరణ బిల్లులను తగలబెట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరుని తొలగించి పూజ్యబాపూ గ్రామీణ రోజ్ గార్ యోజనగా మార్చడం చట్టంలో వ్యవసాయ కార్మికులకు నష్టం కలిగించే విధంగా కొన్ని అంశాలు చేర్చడం సరైన విధానం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామీణ పేదలు అనేక ప్రాంతాలలో వ్యవసాయ పనులు అయిపోగానే సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారని,వారి పిల్లల చదువులు వారి ఆరోగ్య విషయాల్లో వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వీటిని నివారించిడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చట్టసవరణను వెనక్కి తీసుకొని రెండు పూటల పని విధానాన్ని మానుకుని కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ చట్టాన్ని పట్టణ ప్రాంతాల కార్మికులకు కూడా కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఈదర సుబ్బారావు రైతు సంఘం మండల కార్యదర్శి ఎన్వి నరసింహం కే అంజయ్య కే సింగయ్య పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి, మేజరన్యూస్: 17వ తేది బుధవారం 33/11కెవి నిప్పట్లపాడు సబ్ స్టేషన్ వద్ద వర్క్ జరుగును. కావున ఉదయం 7.00 గంటల నుండి 10.00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిదిలోని విద్యుత్ అంతరాయం కలుగును. కావున నిప్పెట్లపాడు సబ్ స్టేషన్ పరిదిలో నిప్పట్లపాడు, దేవరపాలెం, బక్కిరెడ్డిపాలెం,ఒబచెట్లపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని చీమకుర్తి, విద్యుత్ శాఖ, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్.మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాకు ఎంపికైనా 281 మంది కానిస్టేబుళ్ళు

### ఈనెల 22 నుంచి తొమ్మిది నెలలు పాటు శిక్షణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన పోలీసు కానిస్టేబుళ్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈనెల 22వ తేదీ నుండి తొమ్మినెలలు శిక్షణ ప్రారంభం కానుంది. ఈసందర్భంగా ప్రకాశం జిల్లాకు ఎంపికైన 281మందిలో (సివిల్ 88 మంది పురుషులు, 38 మంది మహిళలు, ఏపిఎస్‌పి - 155మంది) కానిస్టేబుళ్లతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కానిస్టేబుళ్లు శిక్షణా కాలంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి నిర్వహణలో ఉండాల్సిన బాధ్యతపై వారికి అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణకుమార్, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ




ముందుగా ఎంపికైన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. పోలీసు ఉద్యోగం అనేది అత్యంత బాధ్యతతో కూడినదని, ఇకపై వ్యక్తిగతంగా వృత్తిపరంగా ప్రతి ఒక్కరూ హుందాగా వ్యవహరించాలని సూచించారు. కానిస్టేబుల్ అనేది పోలీసు శాఖకు వెన్నుముక్క లాంటిదని, కానిస్టేబుళ్ల లేకుండా పోలీసు శాఖను ఊహించలేమని, క్షేత్ర స్థాయిలో వారు అందించే సేవలపైనే లా అండ్ ఆర్డర్ వ్యవస్థ ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా సైబర్ నేరాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రత, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి ప్రతి అంశంలో కానిస్టేబుల్ పాత్ర అత్యంత కీలకమ న్నారు. శిక్షణా కేంద్రాల్లో అందుతున్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకుని, తొమ్మిది నెలల శిక్షణను ఉత్తమంగా పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పోలీసు అధికారులు ఆకాంక్షించారు. అనంతరం విజయవాడకు వెళ్లే అభ్యర్థుల ప్రయాణాన్ని అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి.వి.రమణ కుమార్, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, డీటీసీ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ఆర్ఐ రమణారెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేసి ప్రజారోగ్యాన్ని కాపాడండి

కొమరోలు, మేజర్ న్యూస్: అంకితభావంతో పనిచేసే ప్రజారోగ్యాన్ని కాపాడాలని మంగళవారం నాడు జరిగిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మీటింగ్లో మండల పరిషత్ అధ్యక్షురాలు కామూరి అమూల్య తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక డాక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్లు చంద్రశేఖర్, డాక్టర్ శాంతిలు ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో వైద్య సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి తెలియజేస్తూ రెడ్డి చర్ల, బ్రాహ్మణపల్లి, చింతలపల్లి, అల్లినగరం హెల్త్ సెంటర్లలో ఎలక్ట్రిఫికేషన్ నీటి వసతి లేకపోవడం, రెడ్డిచెరలో హెల్త్ సెంటర్ కి వెళ్ళడానికి దారి లేకపోవడం, స్థానిక పిహెచ్సిలో ఆర్వో ప్లాంట్ తదితర సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా ఎంపీపీ అమూల్య, ఎంపీడీవో ఎస్ సత్యంలు మాట్లాడుతూ సంబంధిత అధికారులతో వెంటనే సమావేశం ఏర్పాటు చేసుకొని





సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. అలాగే ఆసుపత్రికి అదనంగా మందులు కొనడం కోసం మండల పరిషత్ నుంచి పదివేల రూపాయలు చొప్పున అందిస్తామని ఎంపీపీ హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులలో అంకితభావంతో ప్రజలకు పనిచేసే ఏకైక సిబ్బంది వైద్య సిబ్బంది అని అటువంటి వైద్య సేవలను బాధ్యతగా ఇష్టంతో పని చేసినట్లయితే, మండల ప్రజల ఆరోగ్యంకు ఎటువంటి ఇబ్బంది ఉండదని కావున సిబ్బంది అందరూ కూడా మండల ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించే విషయంలో సేవలందించే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని తెలియజేశారు. రెడ్డి చర్ల సర్పంచ్ ఉమాదేవి తాటిచెర్ల ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పాస్టర్లకు వస్త్రాల బహుకరణలో కందుల విగ్నేష్‌రెడ్డి



పొదిలి, మేజర్‌న్యూస్ :రాబోయే క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాప్టిస్ట్ ఫీల్డ్ పాస్టర్లకు వస్త్ర బహుకరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, టీడీపీ యువ నాయకులు కందుల విగ్నేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఏబీఎన్ కాంపౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిఎన్‌ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కందుల విగ్నేష్ రెడ్డి మాట్లాడుతూ, పాస్టర్లు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. పాస్టర్లకు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మా ఇంటి తలుపు మీకు ఎప్పుడూ తెరుచుకునే ఉంటుందని అని హామీ ఇచ్చారు. మా నాన్నను గెలిపించిన మీ అందరిని మేము ఎప్పటికీ మరచిపోమని టీడీపీ యువ నాయకులు స్పష్టం చేశారు. అనంతరం, కందుల విగ్నేష్ రెడ్డి మరియు వరికుంట్ల అనిల్ కుమార్ చేతుల మీదుగా పొదిలి బాప్టిస్ట్ ఫీల్డ్ పాస్టర్లకు క్రిస్మస్ కానుకగా వస్త్రాలను బహుకరించారు. కార్యక్రమంలో పొదిలి పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రత నిబంధనలతోనే మెరుగైన సమాజం: సిఐ

దర్శి మేజర్‌న్యూస్:రోడ్డు భద్రత నిబంధన పాటించి ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిఐ వై రామా రావు కోరారు. దర్శి సర్కిల్ పరిధిలోని దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాలలో ఉన్న అన్ని పెట్రోల్ బంకుల యజమానులతో దర్శి సర్కిల్ ఇన్స్పెక్టర్ వై.రామారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈవిషయంపై ప్రజలకు అవగాహన కల్పించడంలో పెట్రోల్ బంక్ యజమా నులు సహకరించాలని సీఐ వై.రామారావు సూచించారు.ప్రతి పెట్రోల్ బంక్‌లో ఒక వ్యక్తిని నియమించి, అతని ద్వారా మైక్ ద్వారా నిరంతరం హెల్మెట్,సీట్ బెల్ట్ ప్రాధాన్యతపై ప్రకటనలు వినిపించాలని తెలిపారు.



## వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఏవో

పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బైటమంజులూరు, ముప్పవరం గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగు చేసి ఈ పంట నమోదు చేయించుకున్న రైతులు దగ్గర ఉన్న వరి పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రం మైన రామకూరు రైతు సేవ కేంద్రంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 2,389 ప్రకారం అమ్ముకొనవచ్చునని కావున రైతులు రైతు సేవకేంద్ర అధికారులు కలిసి పంటలను అమ్ముకొనుటకు షెడ్యూల్ తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటకు అక్కడక్కడ కత్తెరపురుగు ఆశించి ఉన్నదని దీని నివారణకు ఇమామెట్టిన్ బెంజోయేట్ అనే ముందుని లీటర్ నీటికి 1.5 గ్రాములు చొప్పున నీటిలో కలిపి పైరు మోములో పడే విధముగా సాయంత్రం వేళ పిచికారి చేసుకోన్నచో పురుగు ఉధృతిని నివారించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శివరాజు, వ్యవసాయ సహాయకులు టి.గోపి కిరణ్ ఆయా గ్రామాల రైతు పాల్గొన్నారు.